సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 3 జనవరి 2024 : పేజీలు 11

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు : తులసిరెడ్డి



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలో మీడియా సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇక ఆంధ్ర ప్రదేశ్ లో కూడా అధికారంలోకి వస్తుంది అని డా.యన్. తులసిరెడ్డిఅన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అరణ్య వాసం ముగిసిందని,గత వైభవం తిరిగి ప్రారంభమైందని ఆయన అన్నారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెహ్రూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని పులివెందుల నియోజకవర్గం లింగాలలో మీడియా సమావేశంలో ఆయన అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా పది సంవత్సరాలు అధికారం కోల్పోయి అరణ్యవాసం చేయవలసి వచ్చింది అన్నారు. తెలంగాణలో పది సంవత్సరాలు అరణ్య వాసం ముగించుకొని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అదే విధంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో కూడా అరణ్య వాసం ముగించుకొని అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నిన్న కర్ణాటక, నేడు తెలంగాణ రేపు ఆంధ్రప్రదేశ్ అన్న నినాదంతో కాంగ్రెస్ ముందుకు పోతుందని

మిగతా 2లో

### ఈ ఏడాది పదిలో

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**-విద్యాశాఖ అధికారుల సమీక్షలో కలెక్టర్ వి. విజయ్ రామరాజు**



**కడప బ్యూరో మేజర్ న్యూస్:**పోలింగ్ స్టేషన్ లవద్ద సదుపాయాలను సంసిద్ధం చేయాలి ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో వైఎస్ఆర్ జిల్లా 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో అన్ని పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఆరోగ్యం, మనబడి "నాడు నేడు" ఫేస్-2 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమగ్ర శిక్ష పివో డా. అంబవరం ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష, ఐసీడీఎస్ పీడి శ్రీలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్నలతో కలిసి విద్యాశాఖ, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి మంచి ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. పదవ తరగతి సిలబస్ త్వరితగతిన పూర్తి చేసి రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. గత ఏడాది టెన్త్ లో వచ్చిన ఫలితాలను బేరీజు చేసుకుని, ఫలితాలు తక్కువ వచ్చిన సబ్జెక్టులకు సంబందించిన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేసి ఏవైనా లోటుపాట్లుంటే సవరించ్చాలన్నారు. సరిచేయాలన్నారు. విద్యాప్రమానాల పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 100% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లాకు గుర్తింపు తీసుకురావాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అంతేకాకుండా 6వ తరగతి నుండి అన్ని తరగతులకు ఐ.ఎఫ్.పి. ఇన్స్టాలేషన్ ఖచ్చితంగా జరగాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా పిల్లల్లో పౌష్టికాహార లోపాలు కనిపించకుండా విద్యాశాఖ అధికారులు వైద్యాధికారుల సమన్వయంతో

మిగతా 2లో



## కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం

**- వైఎస్ఆర్టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**

**వేంపల్లె మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు వైఎస్సార్టీపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వెల్లడించారు. మంగళవారం వేంపల్లె మండలం ఇడుపుల పాయలోని వైఎస్సార్ ఘాట్ వద్దకు చేరుకుని దివంగత వైఎస్ఆర్ సమాధికి నివాళు లర్పించారు. అలాగే ప్రత్యేక పార్ధనలు చేశారు. అనంతరం తల్లి వైఎస్ విజయమ్మ, కుమారుడు రాజారెడ్డి, కుమార్తె అంజలి, కాబోయే కోడలు అట్లూరి ప్రియ, వియ్యంకులు, కుటుంబ సభ్యుల తో కలిసి వైఎస్ఆర్ సమాధి వద్ద వివాహ ఆహ్వాన పత్రికను ఉంచి ఆశీస్సులు పొందారు. అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన కుమారుడు రాజారెడ్డి, అట్లూరి ప్రియతో ఈనెల జనవరి 18న నిశ్చితార్థం, ఫిబ్రవరి 17న వివాహం జరుగబోతున్న నైపథ్యంలో తమ తండ్రి దివంగతనేత వైఎస్ఆర్ ఆశీస్సులు పొందేందుకు ఇడుపులపాయకు రావడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్టీపీ మద్దతు ఇవ్వడంతోనే కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్నారు. ప్రజావ్యతిరేకత ఉన్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించడంలో వైఎస్సార్టీపి

మిగతా 2లో



## ఇసుక అక్రమ రవాణా ఆపాలని గ్రామస్తులు నిరసన

వివరాలు 3లో





## మీకు మేలు జరిగి ఉంటేనే మళ్లీ జగనన్నకు ఓటు వేయండి

## రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

వివరాలు 4లో



## ఘనంగా బలిజ కులస్తులు నూతన సంవత్సర వేడుకలు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**మండల కేంద్రమైన దువ్వూరులో బలిజ కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా 2024 ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు నిర్వహించడంజరిగింది. దువ్వూరు లోని రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో ఉన్న రియల్టర్స్ పాశం లక్ష్మీనరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటారు.అంద్రోతు రామచంద్రుడు, శ్రీ పాశం రామ్మోహన్, పాశం పెద్ద వెంకటసుబ్బయ్య, సింగంశెట్టి సంజీవరాయుడు, అర్దాకుల కృష్ణయ్య, చెన్నంశెట్టి కృష్ణయ్య, అందె వెంకటరమణ, అందె శ్రీనివాసులు, పాశం కొండయ్య తదితరులు కొత్త సంవత్సర వేడుకలు పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ కులస్థులలో సీనియర్ నాయకులు సోమేసుల గురప్ప, శిరసాని బాలకొండయ్య, తోట గురప్ప, చెన్నంశెట్టి కొండయ్య తదితరుల చేత 5 కేజీల కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో పాశం రామ్మోహన్, శీరసాని రెడ్డయ్య, అర్దాకుల భరత్, కోనేటి నరసింహ తదితర యువత అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు.

## మాట తప్పని మడమ తిప్పని మన జగనన్న :ఎమ్మెల్యే చింతల



**పీలేరు మేజర్ న్యూస్:** చెప్పిన మాట మేరకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనవరి 1 నుండి 3000 పెన్షన్ వాలంటీర్ల ద్వారా పంపిణీ చేస్తున్నారని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రతి పెన్షన్ దారి ముఖములో చిరునవ్వు సంతోషం కనిపిస్తుందని మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని వైసిపి ఎమ్మెల్యేగా మళ్లీ మూడోసారి ముచ్చటగా మిమ్మల్ని ఓట్లు వేసి గెలిపిస్తామని వారు వారి మనోభావాలను బయటపెట్టినట్లు ఆయన తెలిపారు. మంగళవారం పీలేరులోని ఎలమంద క్రాస్ కావలపల్లి కడప రోడ్డు ప్రాంతాలలో గడపగడపకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో పాల్గొని ఇల్లు ఇల్లు తిరిగారు వీధులలోని ప్రతి ఒక్కరూ సాధారంగా ఆహ్వానించి ఆదరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యుడు జీవి శ్రీనాథ్ రెడ్డి, యువ నాయకుడు జీవి రాకేష్ రెడ్డి, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, వైస్ ఎంపీపీ చలపతి, ఎంపిటీసీ సభ్యుడు నరసింహారెడ్డి సర్పంచ్ షేక్ జీనత్ షఫీ, వైసిపి యువ నాయకులు ఎస్ ఎం జావిద్, వార్డు మెంబర్ హబీబ్, మాజీ సర్పంచ్ హుమాయున్ వీఆర్వో వెంకటరమణ, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న మెగా క్రికెట్ టోర్నమెంట్

**కలసపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కలసపాడులో సంక్రాంతి పండుగ శుభవేళ సందర్భంగా కలసపాడు మండల యూత్ ఆధ్వర్యంలో కలసపాడు మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెల 8 నుండి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని యూత్ కమిటీ నాయకులు ప్రతినిధులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే టీములు ఈనెల ఆరవ తేదీలోపు వివరాలను తెలియజేస్తూ ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు , ద్వితీయ బహుమతి 20వేల రూపాయలుగా నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొనేవారు సమగ్ర విచారణ కొరకు 9553076115బిబి8328668723, పై ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారాన్ని తెలుసుకోవాలని తెలిపారు.

## కలసపాడులో పెన్షన్ల పెంపు వారోత్సవాలు

**కలసపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పెంపుపై ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 2023లో 2750రూపాయలు ఉన్న పెంచన్ 2024 జనవరి నుండి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇకపై ప్రతినెల వైఎస్ఆర్ పెన్షన్ కానుక 3000 రూపాయలుగా పెంచడం అభినందనీయమని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఆధ్వర్యంలో ఉత్సవం ఏర్పాటు చేసిందని మంగళవారం మహిళా సమాఖ్య శ్రీ శక్తి భవనం కార్యాలయంలో పెన్షన్ దారులు మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల నుండి పెన్షన్ 3000 గా పెంచి ,పెంచన్ దారులకు క్రొత్త సంవత్సరంలో ఇచ్చిన కానుక పెన్షన్ దారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ,ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా గారలకు పెన్షన్ దారులుకృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మహబూబ్ బీ ఆదిత్య రెడ్డి రాజుపాలెం సర్పంచ్ సుధా రామకృష్ణారెడ్డి కొత్తకోట సహకార సంఘం ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి పురుషోత్తం రెడ్డి మండల జెఎస్సి కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మండల అధ్యక్షులు నిర్మల నారాయణ మండల ఉపాధ్యక్షులు అన్నారెడ్డి విజయభాస్కర్ రెడ్డి అకన్న గారి గురువు రెడ్డి రాంబాబు షరీఫ్ పులి వీరారెడ్డి కలసపాడు మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు : తులసిరెడ్డి

**(మొదటి పేజీ తరువాయి)**తులసిరెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు ఆంధ్రప్రదేశ్ లో ఆరు సూత్రాలు అమలు చేస్తామన్నారు. వ్యవసాయ రుణాలు మాఫీ, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ సరఫరా, ప్రతి నిరుపేద కుటుంబానికి 6000 ఆర్థిక సహాయం, ప్రత్యేక హెూదా అమలు, రాయలసీమకు ఉత్తరాంధ్ర కు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ అమలు, కడపజిల్లాలో స్టీల్ ప్లాంట్ తో సహా విభజన చట్టంలోని అన్ని అంశాలు అమలు చేస్తామన్నారు. అలాగే కాంగ్రెస్ ఆరు సూత్రాలు అధికారంలోకి సోపానాలు అన్నారు. సోనియా గాంధీ స్ఫూర్తితో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేసి రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో లింగాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి, తిరుపాల్ రెడ్డి,శివ,వెంగల్ రెడ్డి,రమేష్,నూర్ భాషా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు,అమర్, ఉత్తన్న,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నాడు నేడు పనుల్లో ఎక్కడైనా అసంపూర్తిగా ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల సన్నద్ధత గురించి మాట్లాడుతూ మండల తహసీల్దార్ సహకారంతో సంబంధిత ఇంజనీరింగ్ టీమ్ తో కలిసి తమ పరిధిలోని పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఎంఈఓ లను ఆదేశించారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద రాంప్ లను ఏర్పాటు చేయాలన్నారు. సరిపడా లైట్లు, ఫ్యాన్లు, మంచినీరు, టాయిలెట్లతో పాటు.. కిటికీలు, తలుపులు వంటి సాధారణ భద్రతా ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. అంతేకాకుండా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద చంటి బిడ్డలతో ఓటర్ల సౌకర్యార్థం ఒక్కో అంగన్వాడీ ఆయాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్, మండల ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి)**కీలకపాత్ర పోషించిందన్నారు. వైఎస్సార్టీపి పోటి చేయకపోవడంతో దాదాపు 31 నియోజకవర్గాల్లో 10 వేల మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. వైఎస్సార్టీపి చేసిన త్యాగానికి కాంగ్రెస్ పార్టీ విలువనిచ్చి పార్టీలో చేరేందుకు ఆహ్వానించడం జరిగిందని, అలాగే కాంగ్రెస్‌తో కలిసి పనిచేసేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. దేశంలోనే అతిపెద్ద సెక్యులర్‌పార్టీ కాంగ్రెస్ అని, ఆ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నేడు ఢిల్లీకి బయలుదేర నున్నట్లు వైఎస్ షర్మిల వెల్లడించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుండ్లకుంట శ్రీనివాసులు, వేలూరు శ్రీనివాసరెడ్డి, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్నాథరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించాలి

## – ఏఐటీయూసీ,ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ డిమాండ్

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఎన్నో ఏళ్ల తరబడి గర్భవతులకు,బాలింతలు,పసిపిల్లలకు,ప్రజల కు అనేక వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించి,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి ,మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు. ఏపీఆశా వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మదనపల్లి అర్బన్ దొంతి వీధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ కు ఏఐటీయూసీ నాయకులు,ఆశా కార్యకర్తలు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఆశావర్కర్లకు నెలకు రూ.15 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని,సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. సెలవులు, మెటర్నిటీ, మెడికల్ సెలవులు, పర్మినెంటు చేయడం,ఎఎన్ఎం పోస్టుల భర్తీలో ఆశావర్కర్లకు వెయిటేజీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆశాలకు రూ.10 లక్షలు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కోవిడ్ కాలంలో మరణించిన ఆశాలకు రూ.10 లక్షలు నష్టపరి హారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఆశాలతో అనవ సరమైన పనులు చేయించవద్దని,వారిపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు.వెయ్యి నుంచి 1,200 జనాభాకు ఒక ఆశాను కేటాయించాలని కోరారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.10 వేల వేతనం నెలలో ఒకేసారి ఇవ్వాలని, నాణ్యమైన సెల్ఫోన్లు,4జి సిమ్ కార్డులు




ఇవ్వాలని డిమాండ్ చేశారు.కొన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలోఆశా కార్యకర్తలను తోటి సిబ్బంది ఆశాలను చులకణభావంతో చూడటం మానుకోవాలని కోరారు. ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరిం చకపోతే 2024 లో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, కల్పనా, లక్ష్మి భవానీ,కుమారి, పౌజియ, శోభారాణి, సైలజ కుమారి,రేఖా, కృష్ణవేణి, వాణిశ్రీ,విమలాంజన పాల్గొన్నారు.

## వెనుకబడిన విధ్యార్థి పట్ల శ్రద్ధ చూపాలి

### - ఎంఇఓ జాఫర్ సాదీక్



**వేంపల్లె మేజర్ న్యూస్:**తరగతుల్లో అభ్యసనం నందు వెనుకబడిన విధ్యార్థి పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ఎంఇఓ జాఫర్ సాదీక్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రైమరీ, సెకండరీ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు కాంప్లెక్స్ సమావేశాల్లో తప్పనిసరి హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులకు బోధన పరంగా ఎదురయ్యే సందేహాలు నివృత్తి చేసుకునేందుకు ప్రధాన వేదిక స్కూల్ కాంప్లెక్స్ అన్నారు. అలాగే విధ్యార్థి అభ్యసన స్థాయి పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఛైర్మన్ శివమునెమ్మ, డిఆర్పీ చెరుకూరు శ్రీనివాసులు, హెచ్ఎంలు నాగాంజనేయులు, రవికుమార్, సంజీవకుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ఢీకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సిద్ధవటం మేజర్ న్యూస్:**మండలంలోని మాధవరం -1 సమీపంలోని రైల్వేట్రాక్‌పై మంగళవారం తెల్లవారుజామున రైలు ఢీకుని గుర్తు తెలియని వ్యక్తి (30) మృతి చెందినట్లు రైల్వే ఎస్సై రారాజు తెలిపారు. తిరుపతివైపువెళ్లే రైలు ఢీకుని గుర్తుతెలియనివ్యక్తి మృతి చెందాడన్నారు. ఈమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## అధిక రేట్లకు అమ్ముతున్న మద్యం బాటిళ్లు పట్టివేత



**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** సింహాద్రిపురం మండలం, బలపనూరు గ్రామంలోని సింహాద్రిపురం పులివెందుల మెయిన్ రోడ్ పక్కన తన చిల్లర అంగడి ముందు తెల్లటి సంచిలో మద్యం బాటిల్ లను వుంచుకొని దారిలో వచ్చి పోయే వారికి ప్రభుత్వ రేటు కంటే ఎక్కువ మొత్తానికి ఒక వ్యక్తి అమ్ముతున్నాడని సమాచారం రావడంతో సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ ఎస్సై ఎస్ కె రోషన్ ఆయన నేను నా సిబ్బంది సహాయంతో చట్ట పరమైన అనుమతి లేకుండా అధిక రేట్లకు దారిలో వచ్చి పోయే వారికి మద్యం బాటిల్ లను అమ్ముతున్న వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుండి రాయల్ ప్యాలెస్ వి సోప్ బ్రాందీ 180 8 లిక్విడ్ బాటిల్స్‌ను లను స్వాధీనం చేసుకోని అతనిని అరెస్ట్ చేసి అతనిపై కేసు నమోదు చేయడం అయినది. సందర్భంగా ఎస్సై రోషన్ మాట్లాడుతూ సింహాద్రిపురం మండలం నందు ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు ఉన్న సెల్: 9121100613 నెంబర్ కి కాల్ చేసి తెలియ చేయగలరు, అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచబడును మరియు వారికి పారితోషకం ఇవ్వబడును అని సింహాద్రిపురం ఎస్సై తెలిపారు.

## పిట్టావాండ్లపల్లిలో పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్ న్యూస్** :పిట్టావాండ్లపల్లెలో పేకాట ఆడుతున్న నలుగురిని నిమ్మనపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మంగళవారం ఎస్సై రామకృష్ణ మీడియాకు తెలిపిన వివరాలు మేరకు.. మండలంలోని పిట్టావాండ్లపల్లి సమీపంలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురు జూదరులను పట్టుకుని అరెస్టు చేసినట్లు చెప్పారు. వారివద్ద 2,300 సీజ్ చేశామన్నారు

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం



**రాయచోటి మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ఏపీకి ప్రత్యేక హెూదా తెస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలో వచ్చి ఐదేళు కావస్తున్న హెూదా మాటే మరచి తనపై ఉన్న ఈడీ కేసులనుంచి కాపాడుకో వేయడానికి బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారారని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగం రామకృష్ణారెడ్డి అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్ర ప్రదేశ్‌గామార్చి మోడీ, అమిత్ షాల పాదాల చెంత ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారన్నారు. మంగళవారం ఆయన నేటి దినపత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ బిజెపి రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందని, ప్రత్యేక హెూదాకు పంగనామాలు పెట్టిందని, ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలు ఇచ్చిందని,కడప జిల్లా స్టీల్ ప్లాంట్ కు స్వస్తి పలికిందని, దుగ్గరాజపట్నం ఓడరేవు వూసే లేదని, పోలవరం శాపం గా మారిందని ఆయన చెప్పారు. విజయవాడ మెట్రో, విశాఖ రైల్వే జోన్, విశాఖ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్, విశాఖపట్నం ప్లాంట్ ను అమ్మకానికి పెట్టిన బిజెపితో దోస్తీ పెట్టుకున్న పార్టీలకు కాస్తయినా సిగ్గు శరం లేదన్నారు.రాబోవు ఎన్నికల్లో బిజెపితోపాటు గోడపైన పిల్లిలాఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలకు ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుటకు స్థానిక సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి కావలసిన వ్యూహాలనువారు రచించుకున్నారని తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ లో వైయస్ షర్మిలాచేరే అవకాశం ఉంది కనుక మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై ఉక్కు పాదం : వినోద్ కుమార్



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు సర్కిల్ పరిధిలోని కెవిపల్లి కలకడ మండలాలలో గత 15 రోజులుగా మా సిబ్బందితో రాత్రి పగలు అక్రమ సార తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిస్తూ అక్రమ సారా తయారీని అరికట్టామని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వినోద్ కుమార్ మంగళవారం తెలిపారు. తాను ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత పీలేరు సర్కిల్ పరిధిలో సిఐ విధులను నిర్వహించుటకు 15 రోజులు ఇక్కడే ఉంటూ మారుమూల గ్రామాలలో ప్రత్యేకించి సుగాలి తాండాలలో తిరిగానని ముగ్గురిని అరెస్టు చేసి అక్రమసార తయారీ సిద్ధంగా ఉంచిన ఊటను ధ్వంసం చేశామని ఎన్నికలు త్వరలో సమీపిస్తుండడంతో కింద కింద స్థాయి అధికారులతో కలిసి జట్టుగా ఏర్పడి పకడ్బందీగా తయారీ అరికట్టగలిగామని. కె.వి పల్లి మండలంలో బసన్న గారి పల్లి తండాలలో, పీలేరు లని జాన్ల గూడ రేవుపల్లి తండాలలో, కలకడలోని తండాలలో తిరిగి వారికి నచ్చచెప్పి సారా తయారు చేయడం అమ్మడం చట్ట విరుద్ధమని వాటిని మానేస్తే ప్రభుత్వపరంగా ఉపాధిని కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గంజయి అక్రమ రవాణా జరగకుండా కొరియర్లు, డిటిసిలు, నవత, ఫాస్ట్ పార్సల్, పోస్ట్ ఆఫీస్లు, ఆర్టీసీ బస్టాండ్ పార్సెల్ సర్వీసులు తనిఖీ చేశామని మరియు మూడు ఇసుక లారీలను పట్టుకున్నామని ఒక ద్విచక్ర వాహనాన్ని పట్టుకున్నామని వినోద్ కుమార్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

### - బిజెపి ఇన్చార్జి మాచనూరు సుబ్బరాయుడు



దువ్వూరు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన అవసరం అని బిజెపి మైదుకూరు నియో జకవర్గ ఇన్చార్జి మాచనూరు సుబ్బారాయుడు సూచించారు. మంగళవారం దువ్వూరు మండలంలోని చిన్నసింగనపల్లె,మదిరేపల్లె గ్రామాలలో వికసిత్ భారత్, సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాల గురించి స్క్రీన్ ద్వారా ప్రజలకు చూపించారు. ఈ సందర్భంగా మైదుకూరు బిజెపి ఇన్చార్జి మాచునూరు సుబ్బరాయుడు మాట్లా డుతూ గ్రామ ప్రజలకు పథకాలు గురించి చెప్పినందుకు అభి నందిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నరేంద్ర మోడీ దేశంలో ప్రజలందరికీ ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నారని, అలాగే మహిళలకు ప్రతినెలా గర్భిణీ స్త్రీలకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందిస్తుందన్నారు. గర్భవతులకు 6వేల రూపాయలు ఉచితంగా అందిస్తుందన్నారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేశారు. డ్రోన్ తో పొలాలకు మందులు ఎలా పిచికారి చేయాలనో రైతులకు చూపించారు, కార్యక్రమంలో సర్పంచులు నంద్యాల మల్లికార్జున,నారుపల్లె శిరీష, ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి, ఈవో పిఆర్‌డి శివ ప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ డాక్టర్ వసంతకుమార్, వైకాపా నాయకులు నారుపల్లె అంకిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ సత్యవాణి, మౌనిక, వెలుగు సిసి భాష, సచివాలయ ఏఎన్ఎం తులసి కుమారి, సిహెచ్ఓ హరి చందన, సౌభాగ్య లక్ష్మి,హరిప్రియ, 104 సిబ్బంది రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి,భాష, వైకాపా నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# టిడిపి ప్రభంజనంలో వైకాపా గల్లంతవడం ఖాయం

### - మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు షాజహాన్ బాషా



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** టిడిపి ప్రభంజనంలో అధికార వైకాపా గల్లంతవడం ఖాయం మాజీ ఎమ్మెల్యే,తెదేపా నాయకులు షాజహాన్ బాషా పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె పట్టణం ఐదవ వార్డు చీకలిగుట్ట సిమెంట్ రోడ్డు అక్కులప్ప అధ్యక్షతన 200 మంది మహిళలు,యువత మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.మంగళవారం స్థానిక బెంగుళూరు బస్టాండు టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువా కప్పి అందరిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ అధికార పార్టీని ప్రశ్నించేవారు ఉంటే దాడి చేస్తారా అని ధ్వజమెత్తారు.తనని నమ్ముకొని తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన వారికి ఎలాంటి కష్టం వచ్చిన ధీటుగా ఎదుర్కొంటామని భరోసా ఇచ్చారు.వాళ్లకు కష్టం వస్తే తనకు కష్టం వచ్చినట్టేనని,వాళ్లకు సంతోషం వస్తే అందరూ కలిసి వేడుక చేసుకుంటామని పేర్కొన్నారు.వైయస్సార్సీపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేసిందన్నారు.ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి పాలనను సాగిస్తున్న ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే అన్నివర్గాలు అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 65 మంది ఎమ్మెల్యేలను మారుస్తున్నారని వస్తున్న వదంతులపై స్పందిస్తూ అభ్యర్థులను మార్చడం కాదని,ముఖ్యమంత్రినే మార్చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా క్షేమాన్ని పణంగా పెట్టిందని,పాలకులు మాత్రం కోట్లకు పడగలెత్తారని,ప్రజల ఆస్తులకు ప్రభుత్వమే యాజమాన్యమనే చట్టం తీసుకువచ్చి ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతూ జైలుకు పంపుతున్నారని నిప్పులు చెరిగారు.కావున రానున్న ఎన్నికల్లో ప్రజలంతా టిడిపికి అండగా నిలిచి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవడానికి పార్టీని బలపర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగూర్ వలి,షంషీర్,బాలమాలి శేఖర్,పూలకుంట్ల హరి,గిరీష్ కుమార్,ఖాజా హుస్సేన్,అక్కులప్ప,రాజన్నతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా ఆపాలని గ్రామస్తులు నిరసన

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్:** పెద్దతిప్పసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం జంబుగానిపల్లి గ్రామస్థులు ఇసుక అక్రమ రవాణా ఆపాలంటూ నిరసన చేపట్టారు.గ్రామ ప్రజలు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఇసుక అక్రమ రవాణా చేయరాదంటూ ఫిర్యాదు చేయడానికి ఎమ్మార్వో కార్యాలయానికి రాగా తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం గేటు మూసివేసి మహిళలు కార్యాలయం ఎదుట కూర్చున్నారు. తహసీల్దార్ రావడంతో అక్కడే ఉన్న ప్రజలు తమకు న్యాయం చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రవిచంద్రారెడ్డి, వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాకు అధికారులు ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. రీచ్ సిబ్బంది తమ గ్రామానికి వచ్చి ఇసుకను తోడేసేందుకు సిద్ధపడ్డారన్నారు. ఇసుకను తరలిస్తే అనంతాపురం, చెన్నరాయునిపల్లి, టి.సదుం గ్రామాల్లో నివాసించే 2వేల కుటుంబాలన రోడ్డున పడుతాయన్నారు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబాలకు ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి పోతాయని ఆవేధన వ్యక్తం చేశారు. తద్వారా తాము వలసలు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఓ కంపెనీవారికి లీజు ఉందంటూ ప్రతినిత్యం తమ గ్రామాల ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. జంబుగానిపల్లి వద్ద చెక్‌డ్యాంకు అనుకొని ఇసుక తోడివేస్తున్నారని, ఇది ప్రశ్నించడానికి వస్తే అధికారులు సమాధానం చెప్పడం లేదని మండిపడ్డారు. గత నెలరోజుల కిందట కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశామని, నెలరోజులు మిన్నకుండిన ఇసుకాసురులు మళ్లీ వారం రోజుల నుంచి తమ గ్రామం వద్దే ఇసుక తోడేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని,ఇసుక అక్రమ తవ్వకాలు నిలిపివేయకుంటే ఉద్యమాలు చేపడతామని అన్నారు.





## అక్రమ మద్యం పట్టివేత

### - సిఐ చాంద్ బాషా

**వేంపల్లె మేజర్ న్యూస్:** అక్రమ మద్యం పట్టుబడినట్లు వేంపల్లె సీఐ చాంద్ బాషా వెల్లడించారు. మంగళవారం రాబడిన సమాచారం మేరకు పోలీసులు అక్రమ మద్యం విక్రయాలపై దాడులు నిర్వహించారు. కుమ్మరాంపల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఎన్.రమణ వద్ద ఉన్న అక్రమ మద్యం 9 క్వాటర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ చట్టవ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు కిరణ్, ఓంశేఖర్, మహేష్ పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి రేషన్ పంపిణీ ఉండాలి : ఆర్డీఓ మధుసూదన్

**వల్లూరు మేజర్ న్యూస్:** ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా రేషన్ బియ్యం సక్రమంగా ప్రతి ఇంటికి పంపిణీ చేయాలని కడప రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ సూచించారు, మంగళవారం మండల కేంద్రమైన వల్లూరులో ఎండిఎం వ్యాన్ ను అకస్మిక తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఇంటింటికి వెళ్లి రేషన్ బియ్యం పంపిణీ చేయాలన్నారు. ప్రజా పంపిణీలో లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీ చేసేటప్పుడు ఎండిఎం వ్యాన్ వెళ్ళినప్పుడు ఆ పరిధిలోని కుటుంబాల వాలంటర్లు దగ్గర ఉండి రేషన్ పంపిణీ చూసుకోవాల న్నారు. అలాగే సంబంధిత గ్రామ వీఆర్ఏ కూడా అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పై అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. రేషన్ కార్డులో ఉన్న సభ్యులకు నిర్దేశించిన పరిణామంలో రేషన్ బియ్యం అందుతుందా లేదా తూకాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## డిఐజి నుండి ఐజిగా పదోన్నతి పొందిన పీలేరుకు చెందిన ఎం.రవి ప్రకాష్



**పీలేరు మేజర్ న్యూస్:**పీలేరుకు చెందిన ఎం.రవి ప్రకాష్ డిఐజి నుండి ఐజీగా పదోన్నతి పొందారు. నూతన సంవత్సరం జనవరి ఒకటో తేదీ ఆంధ్ర ప్రదేశ్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో 1998 నుండి డిఎస్పి, అడిషనల్ ఎస్పీ, ఎస్పీ, డీఐజీగా సమర్ధవంతంగా పనిచేసిన రవిప్రకాష్ కొద్దికాలం కిందట డిఐజి హొదాలో సెబ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు. వీరి సమర్థతకు గుర్తింపుగా ప్రభుత్వం సీఎం గాలంట్రి మెడల్, ప్రెసిడెంట్ మెడల్ బహుకరించడం జరిగింది. ఐజి గా పదోన్నత పొందిన తర్వాత సెబ్ కమిషనర్గా ప్రభుత్వం ఆయనకు బాధ్యతలు అప్పగిచ్చింది. రవి ప్రకాష్ ఆధ్వర్యంలో గంజాయి అక్రమ రవాణాలాంటి అసాంఘిక కార్యక్రమాలను ఉక్కుపాదంతో అనచివేశారు.ప్రభుత్వం డీఐజీ నుండి ఐజీగా పదోన్నతి కల్పించిన నేపథ్యంలో రవిప్రకాష్‌కు సెబ్ ప్రధాన కార్యాలయంలో కమిషనర్గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెబ్ సిబ్బంది మరింత బాధ్యతగా పనిచేయాలని, విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రవి ప్రకాష్ స్వస్థలం పీలేరు మండలం, వేపులబైలు పంచాయితీ, బండమీదపల్లి. రవి ప్రకాష్ తండ్రి విశ్రాంతి డిఎస్పి ఎం.రామచంద్రయ్య అయ్యప్పరెడ్డి కాలనీ, పీలేరులో నివాసం ఉంటున్నారు. సోదరుడు ఎం.కిరణ్ కుమార్ గూడూరు ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్నాడు. కిరణ్ కుమార్ పేరు గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిశీలనలో ఉంది.

## సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రికి పట్టవా..?

### -మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రికి పట్టవని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి తెలిపారు. మంగళవారం బాబు షురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 46వరోజు మునిసిపాలిటీ పరిధిలోని 25వవార్డు మట్టిమసీద్, శాంతకుమారి వీధులలో తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా ప్రచారం చేశారు. ఉచిత పథకాలు ఇస్తే సరిపోతుందా రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రికి పట్టదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు ఖలందర్, షేక్ జాఫర్, ముస్తఫా,ఖలీమ్, షేక్ ఖాజా, అబ్దుల్ రెహమాన్, మాజీ ఎంపిటిసి శామీర్,ముల్లా రియాజుద్దీన్, గౌస్ బాషా, ఖాదర్బాషా, ఖాజా మొహిద్దిన్, జావీద్, ఖాదరవల్లి, ఖాసీం, షఫీఉల్లా, రోషన్ సాదక్,టప్పా మహబూబ్ బాషా, ముల్లంసాబ్ గారి రియాజ్, యస్ రసూల్ గౌస్, పల్లా శంకర్ నారాయణ, ధనిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, పాములేటి నరసింహులు, నారాయణ సత్యనారాయణ, జక్కా సింగారయ్య తదితరులు పాల్గొన్నారు.



## మీకు మేలు జరిగి ఉంటేనే మళ్లీ జగనన్నకు ఓటు వేయండి

**- చింతకుంట,బుక్కాయపల్లెలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే**
**- శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి**



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు మేలుచేసి ఉంటే మళ్లీ మీరు వైవికాపాకు ఓట్లు వేసి తిరిగి ముఖ్యమంత్రిని వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని చింతకుంట బుకాయిపల్లె గ్రామ పంచాయతీలలో పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుకలను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంటరి మహిళలకు వితంతువులు దివ్యాంగులకు గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ప్రకారం వారికి 3 వేల రూపాయలు పెన్షన్ అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వచ్చి చెల్లిస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో ఎవరికైనా పెన్షన్ రావాలంటే ఎవరైనా చనిపోయి ఉండాలని అది కూడా అధికార పార్టీ వారికే ఇచ్చేవారు అన్నారు. ప్రస్తుతం వైయస్ జగన్ రెడ్డి ప్రభుత్వంలో పార్టీలు చూడకుండా, కులాలు, మతాలు, చూడకుండా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని రఘురామిరెడ్డి అన్నారు. అవ్వ తాతలు వేచి చూడకుండా ప్రతి నెల ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే డోరు కొట్టి మరి పెంచిన డబ్బులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మరి ఇంటి వద్దకే రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని కూడా తెలిపారు. 102 సంవత్సరాల మహిళకు ఎమ్మెల్యే పెన్షన్ అందజేశారు .ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కోగటం వీరారెడ్డి, చింతకుంట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ఖాదర్బాషా, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఖాదర్బాషా, ఎంపీడీవో జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ కానాల ఓబుల కొండారెడ్డి, సచివాలయ కన్వీనర్ లు ఎల్. వీర శేఖర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, వైకాపా నాయకులు గోపిరెడ్డి శ్రీనివాసులరెడ్డి సంఘన హరినాద్ రెడ్డి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సుప్రియ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదింపాలి

**-బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి**



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని జమ్మలమడుగు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు మంగళవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11,12వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మల మడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి కన్నెల్లూరు మోటు లో పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరుగుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు, ఇంటి పన్ను, పెంచి పేద మధ్యతరగతి వారికి ఇబ్బందులు గురిచేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని కోరారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జింకల భాష, చెన్నయ్య,అబ్దుల్ కరీం,సుధాకర్, శ్రీనివాసులు, కొండయ్య యాదవ్, తెలుగుదేశం జనసేన పార్టీ, నాయకులు, కార్యకర్తలు, దేవగుడికుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

### -ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృతానగర్ నందు మంగళ వారం ఎమ్మెల్యే రాచ మల్లు శివప్ర సాద్ రెడ్డి పర్యటించారు అక్కడి సమ స్యలను పరి రక్షించి అక్కడి ప్రజలతో సమా వేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులు పిలిపించి తక్షణమే ఆ ప్రజల యొక్క సమస్యలను తీర్చాలని ఆదేశించారు. అనంతరం 20 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పూర్తి చేస్తామని ఆయన సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు ఏ ఒక్కరికి చిన్న సమస్య రాకూడదనే దృఢ సంకల్పంతో వైసీపీ ప్రభుత్వం నడుస్తుందని అందుచేత ఎక్కడ కాని చిన్న సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన తెలిపారు రోడ్లు డ్రైనేజీలు పెన్షన్లు ఇతరత సమస్యలు ఏమైనా ఉన్న తమకు తెలియజేంచాలని మరోమారు ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనప కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి, మాజీ కౌన్సిలర్ సౌరి సుభాష్ రెడ్డి, ఎంపిటీసి డిస్ శ్రీనివాసులు, వార్డు మెంబర్లు హనుమంత రెడ్డి, చికెన్ భాష, మోషే, తాటి గోపాల్ యాదవ్, లక్ష్మీనారాయణ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మెరువ కిషోర్, నందం మల్లేష్, వైసీపీ నాయకులు నల్లమల్ల ఓబులేసు, జైష్ఠాధి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలా! చెత్తకుండీలా!

**చిట్వేలు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కార్యాలయ సముదాయంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి తాసిల్దార్ కార్యాలయం పై భాగం పడిన నీరు ఉపాధి హామీ వెలుగు కార్యాలయంలో పైభాగమున పడిన నీరు భూమిలోకి పోవడానికి దాదాపు 70 వేల రూపాయలతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసింది కానీ చిట్వేలి మండల వెలుగు సిబ్బందికి ఇంకుడు గుంతల యొక్క విలువ తెలుసు లేదో తెలియదు గాని ఆఫీసు ముందు బాగాన చెత్త కుండీ గావాడుకోవడం పర్యావరణవేత్తలు తీవ్ర స్థాయిలో అధికారులపై మండిపడుతున్నారు ఓ పక్క ఐక్యరాజ్యసమితి 2050 నాటికి భారతదేశంలో ఇలాగే కొనసాగితే తీవ్ర తాగునీటి సమస్య ఉద్భవిస్తుందని హెచ్చరిస్తున్న ప్రభుత్వం వీటి గురించి అనేక రకాలుగా అవగాహన కల్పిస్తూ ఉన్న ఇక్కడ అధికారులకు ఆ విషయం తెలియకపోవడం బాధాకరము మండల మెజిస్ట్రేట్ కార్యాలయం అయిన తాసిల్దార్ కార్యాలయం పరిసరాలు అపరిశుభ్రతకు ఆన వాలుగా ఉన్నాయి. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పత్రికలలో వచ్చిన మాకేం సంబంధం లేదు అన్న రీతిలో ఉన్న ఇక్కడ అధికారులు మనసు మార్చుమని భగవంతుడిని ఏడు కోవడం తప్ప ఇక్కడ అధికారులు మనసు మారే గా కాలేదు ఆఫీసు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోలేని కొంత మందిమండల అధికారులు పరిశుభ్రతపై వారికున్న అవగాహన ఇలాంటి దా ప్రజల తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు.



# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్నతోనే సాధ్యం

### రైతులు సుఖశాంతులతో ఉండాలన్నదే జగనన్న లక్ష్యం – లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ అవినాష్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** కలసపాడు కాశినాయన మండలాలలో దాదాపు 36 కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనుల ప్రారంభోత్సవానికి కడప ఎంపీ అవినాష్ రెడ్డి హాజరయ్యారు. కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామం వద్ద మరియు కాశినాయన మండలంలోని గంగనపల్లి వద్ద ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించుటకు భూమి పూజ చేశారు. ఈ లెఫ్ట్ ఇరిగేషన్ ద్వారా కలస పాడు మండలం లోని తెల్లపాడు గ్రామం తెలుగు గంగ కాలవ నుండి తడుకువాగు , మేలకుంట చెరువులకు, కాశి నయన మండలంలోని గంగనపల్లె నుండి వరికుంట్ల ఇటుకలపాడు సావిసెట్టిపల్లె, కొండరాజు పల్లె చెరువులకు మీరు అందించడంజరుగుతుంది. అనంతరం గంగనపల్లి వద్ద ఏర్పాటుచేసిన సభ వద్ద ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు రెండు నెలల్లోపు పూర్తిచేయాలని ఆయన కాంట్రాక్టర్లకు, అధికారులకు తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రెండు మండలాల్లోని 11వేల ఎకరాల సాగు భూమికి నీరు అందించడం జరుగు తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందా లంటేకేవలం జగనన్నతోనే సాధ్యమ న్నారు. ప్రతి రైతు ముఖంలో ఆనందం చూడాలని, అలాగే ప్రతి ఒక్కరూ సుఖశాం తులతో ఉండాలన్నదేజగనన్న లక్ష్యం అన్నారు. అనంతరం కడప మేయర్ సురేష్ బాబు, బద్వేల్ శాసనసభ్యురాలు డాక్టర్‌సుధ, స్థానిక ఎమ్మెల్సీడిసిగోవిం దరెడ్డి లు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభు త్వ హయంలోనూ బ్రహ్మం గారి మఠం తెలుగు రిజర్వాయర్లో 17 టీఎంసీల నీటిని నిల్వ చేసుకున్న దాఖ లాలులేవన్నారు. జగనన్న ముఖ్య మంత్రి అయ్యాక తెలుగుగంగ కాలువ



పనులకు50 కోట్ల రూపాయలు మంజూరు చేయ డం జరిగిందన్నారు. ప్రస్తుతం తెలుగు రిజర్వా యర్లో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేసుకోవడం జరుగుతుందన్నారు. చంద్రబాబు హయాంలో తెల ుగుగంగ అభివృద్ధిపనులు నత్తన డకగా సాగాయ న్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డిజగనన్న హయాంలో రాష్ట్రంలోని అన్ని రిజర్వా యర్లుకళ కళలాడుతున్నా యన్నారు. జరగబోవు 2024 ఎన్నికలలో రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న ,రాష్ట్రం సుభిక్షంగా ఉండా లన్న మరల జగన్మో హన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వ దించి ముఖ్యమంత్రిని చేయా లని వారుకోరారు. ఈకార్యక్రమంలోబద్వేల్ నియోజక వర్గ వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఆదిత్య రెడ్డి, పిఆర్అండ్ఆర్డిప్రభుత్వసలహాదారులు నాగార్జున రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి, బద్వేల్ మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజ గోపాల్ రెడ్డి, ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి,బద్వేల్‌మార్కెట్‌యార్డ్ మాజీవైస ప్రెసిడెంట్‌రమణారెడ్డివైఎస్ ఆర్సిపి నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు. పోరు మామిళ్ల కలసపాడు కాశినాయనఎస్సైలుమల్లికార్జున్‌రెడ్డి,నాగమురళి,అ మర్నాథ్ రెడ్డి గట్టి బందోబస్తును నిర్వహించారు.

# సాయినాథ్ శర్మ ఇంటికి పోటెత్తిన అభిమానులు

### నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి – గజమాలతో అభిమానుల కోలాహలం..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** నూతన ఆంగ్ల సంవత్సరశుభాకాంక్షలు తెలపడానికి కమలాపురం నియోజక వర్గం ప్రజా నాయకుడు నిరుపేదల సేవకుడు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ కు మంగళవారం సాయంత్రం నియోజక వర్గ ప్రజలు ఆయన ఇంటికి పోటెత్తారు. నూతన సంవత్సరం రోజునసాయినాథ్‌శర్మ అందుబాటులో లేకపోవడం తోమంగళవారంసాయంత్రం ఆయన కమలాపురం వచ్చాడనే విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గం లోనిఆయనఅభిమానులువిశేషసంఖ్యలో కమలా పురం సాయినాథ్ శర్మ గృహానికి విచ్చేసి ఆయనకు శుభా కాంక్షలు తెలిపారు. నియోజకవర్గం లోని ఆరు మండలాల నుంచి అభిమానులు విచ్చేసి ఆయనకు గజమాలతో సత్కరించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపి కమలాపురం నియోజక వర్గానికి రాజకీయంగా భవిష్యత్ ఆశాకిరణం సాయినాథ్ శర్మ అని వారు పేర్కొన్నారు. పేద ప్రజలసేవకుడైన సాయినాథ్ శర్మ కు ఈ 2024వ సంవత్సరంబాగా కలిసి రావాలని ప్రజా నాయకుడి గాఉన్నతశిఖరాలకు చేరుకోవాలని వారు కోరారు.. ఈ సందర్భంగా తనకు శుభా కాంక్షలు తెలిపిన వారికీ సాయినాథ్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు..



## అవ్వతాతలపై ప్రేమతో మాటంటే మాటే,

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో వైయస్సార్ పెన్షన్ కానుక మూడు వేల రూపాయలు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లె మండలం మధ్యా హ్నం ఎంపీడీవో కార్యాలయంలో వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.అనంతరం అవ్వ తాతలను ఉద్దేశించి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం వచ్చిఐదు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో సంవత్సరానికి ఒక మారు చొప్పున 2250నుంచి 250 రూపాయలు పెంచుతూ, అవ్వ తాతల మదిలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెరగని ముద్ర వేసుకు న్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హాయంలో జన్మ భూమి కమిటీలు పెట్టి దోచుకున్నారని అన్నారు. పెన్షన్ మంజూరు కావాలంటే నరకంగా ఉండేదని , జన్మభూమి కమిటీలకు లంచాలు



పెన్షన్ తీసుకోవడానికి లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితిలు ఉండేవని, కానీ ఇప్పుడు ప్రతి నెల ఒకటవ తేదీన అది ఆదివారమైన సరే ఇతర సెలవు రోజు అయినా కూడా సూర్యోదయంతోనే మీ ఇంటి తలుపులు కట్టి గుడ్ మార్నింగ్ చెబుతూ మన వాలంటీర్లు మీ ఇంటి ముందుకు వచ్చి మీకు పెన్షన్ అందిస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో మూడు వేల రూపాయల పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది మన ఆంధ్ర రాష్ట్రమని అన్నారు. ఓబులవారిపల్లి మండలానికే 6,799 మంది పెన్షన్ దారులకు దాదాపు ఒక కోటి80 లక్షల రూపాయల ఇస్తున్నామని అన్నారు. అనంతరం పెన్షన్ దారులకు పెంచిన 3000 రూపాయల పెన్షన్ డబ్బులను లబ్దిదారులకు ప్రభుత్వవిప్‌శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, ఎంపీపీచిర్లనాగమ్మ,వైఎస్ఎంపిపి సుమిత్ర,సర్పంచ్ జైపాల్ రెడ్డి,రఫీ, మల్లెం ఈశ్వరయ్య, రైల్వే బోర్డు మెంబర్ తల్లం భరత్ కుమార్ రెడ్డి,ఎంపీటీసీ రోహిణికుమార్‌రెడ్డి,దుర్గాప్రసాద్,మారె సుకుమార్, సుజాత,సినియర్ నాయకులు, కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీడీఓ విజయరావ్, స్పెషల్ ఆఫీసర్ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# యూటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరణ

**పెద్దమండ్యం, మేజర్‌న్యూస్ :** పెద్దమండ్యం మండల కేంద్రంలో మంగళవారం మండలం విద్యాశాఖ అధికారులు పి మనోహర్ జి రామకృష్ణ యుటిఎఫ్ క్యాలెండర్ మరియు డైరీ ఆవిష్కరణ చేశారు.అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాల లో వచ్చే సంవత్సరంవిద్యార్థుల నమోదు పెంచాలని తెలిపారు. మండలంలోని ఉపాధ్యాయులు మండల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్ర మంలో మండ లంలోని ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు యుటిఎఫ్ మండల కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంఈఓలు, ఉపాధ్యాయులు

# కేంద్రప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి..



హెల్త్ కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలోని కొటాల, గోపిదిన్ని పంచాయతీలలో మంగళవారం భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి కోఆర్డినేటర్ మనోహర్ గౌడ్ కోరారు.ఈ సందర్భంగా ఎంపీడీవో సురేంద్రనాథ్, తహసిల్దార్ శ్రీని వాసులు, ఎంఈఓ త్యాగరాజు, కోసువారి పల్లి డాక్టర్ శివకుమార్, ఏఈలు అశోక్, హరినాథ్, సుజాత, ఏపీఓ అంజనప్ప తమ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పనుల వివరాలను గ్రామ సభకు వివరించారు. అదే విధంగా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ భవ హెల్త్ కార్డులు, ఉజ్వల పథకంలో గ్యాస్ కనెక్షన్ పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు దేశభక్తిపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ప్రజలను ఆకట్టుకుంది. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలపై ప్రధాని నరేంద్ర మోడీ సందేశం తో పాటు అభివృద్ధి పథకాల లఘు చిత్రాన్ని ప్రజలు వీక్షించారు. ఈ కార్యక్రమాలలో కార్యదర్శులు నరసింహులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి పేదవారికి జగనన్న ఆరోగ్య సురక్ష



**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పెద్దకూడ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ అలవలపాటి రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష 2 క్యాంప్ పేదవారి ఆరోగ్య పట్ల చక్కటి అవకాశం అన్నారు ఏ ముఖ్యమంత్రి చేయలేని పని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టారని ఎంపీపీ అన్నారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వర కునిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలోఎంపీడీవోసురేంద్రనాథ్, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సుభాషిని,లింగాల మండలం అధికారులు, లింగాల మండలంనాయకులు,వెలిదండ్ల మల్లికార్జు రెడ్డి , రామన్నతలపల్లె జగన్మోహన్ రెడ్డి, పెదకూడాల సర్పంచ్, ఎంపీటీసీ, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరాలు నియంత్రించేలా చర్యలు చేపట్టాలి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో బుధవారం సీఐ తమ్మిశెట్టి మధు నేరాలు నియంత్రించడం మరియు నకిలీ లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో సమావేశం ఏర్పాటు చేసి స్టేషన్ సంబంధించిన రికార్డులు పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎటువంటి సమస్యలున్న వాటిని తెలుసుకొని పరిష్కరించే దిశగాచర్యలుచేపట్టాలన్నారు.కుటుంబకలహాలు,అక్రమమద్యం,ప్రేమ వ్యవహా రాలు,ఆకతాయిలఆగడాలు,రోడ్డుప్రమాదాలు,కోడిపందాలు,పేకాట, గుట్కా, హన్స్ లాంటివి నియంత్రించేలా చర్యలు చేపట్టాలని,రాత్రి వేళలో గస్తీ నిర్వహి ంచాలని ,స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదులు నమోదు చేసి లోక్ అదాలత్ ద్వారా కోర్టులోకేసులు పరిష్కరించేలా చర్యలుచేపట్టాలన్నారు. గ్రామలలో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు కనబడిన స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలనితెలిపారు.ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలని పేర్కొన్నారు. ఎస్సైలు గాయత్రి ,రవీంద్ర,లోకేశ్వర్ రెడ్డి, రామాంజనేయుడు పాల్గొన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న సీఐ మధు

# బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని ఖాజీపేట మండలం పత్తూరు గ్రామంలో బాబు షూరిటీ భవిషత్తు గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ప్రతి ఇంటింటి కీ వెళ్లి అక్కచెల్లమ్మలను,ప్రజలను కలసి బాబు గారు ప్రకటించిన మ్యాని పోస్ట్ లోని మహాశక్తి పథకం గురించి వివరించడం జరిగినది.కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లాలో ఆర్టీసిలో ఉచిత ప్రయాణం,చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15 వేలు,నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షునితో పాటు తెదేపా సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్ :** సింహాద్రిపురం పాతూర్‌లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయం వార్షికోత్సవ పూజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు వాటిలో భాగంగా మంగళవారం కదిరికి చెందిన గోపాల ఉమామహేశ్వర శర్మ,మరో ఇద్దరుస్వాములు హెూమం పంచామృత అభిషేకంపూజలుఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ పూజా కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులుపొందిదర్శించుకోవడంజరిగింది అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసినఆన్నప్రసాదకార్యక్రమాలనుభక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరిగింది.కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జేఎన్టీయూ విద్యార్థినికి వ్యాసరచనల పోటీలలో మొదటి బహుమతి

**పులివెందుల మేజర్ న్యూస్ :** జేఎన్టీయూ పులివెందుల కళాశాలకు చెందిన ఎన్.వీర జ్యోతి అక్టోబర్ నెలలో జరిగినటువంటి జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో మానవత్వమును పెంపొందించు విద్య ఆవిష్కత అనే అంశం మీద మొదటి బహుమతి సాధించింది. ఈమె కళాశాలలో ఈసీఈ డిపార్ట్మెంట్ నందు చివరి సంవత్సరం చదువుకుంటుంది. ఈ సందర్భంగా ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ షేక్ తాజ్ మెహబూబ్, ప్రొఫెసర్ కే.శేష మహేశ్వరమ్మ, వైస్ ప్రిన్సిపాల్ ఎం.సూర్యనారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్.రమణారెడ్డి విద్యార్థినిని అభినందించారు.



# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజక వర్గంలోని చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోనిఅల్లాడుపల్లె సచివాలయం పరిధిలో ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ బద్వేలు సహాయ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి. మల్లేష్‌తో వచ్చి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ" జాస్ " కార్యక్రమంను రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మా కంగా నిర్వహిస్తోందని, జాస్ ప్రోగ్రామ్‌లో ఏ ఒక్క అధికారిగాని, సిబ్బందిగానినిర్లక్ష్యంగా ఉండకూ డదని ఆయన సిబ్బందికి తెలియజేశారు. కార్యక్ర మంలో అన్ని రకాల మందులను, రిజిస్టర్స్ ను, తనిఖీ చేశారు, ఈ కేంద్రంలో ఏమైనా అధికారు లకుగాని సిబ్బందికిగాని ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు.అన్ని రకాల మందులను గురించి ఫార్మసిస్ట్ సుభాషిణిని అడిగి తెలుసు కున్నారు. ఇదే సందర్భంలో చాపాడు వైద్యాధికా రులు డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసు డాక్టర్ శ్రీవాణితో జాస్ ప్రోగ్రామ్ ను గురించి చర్చించారు. మంగళవారం మధ్యాహ్నం వరకు202 మంది పేషెంట్స్‌ను చూసి మందులను పంపిణి చేసినట్లు డాక్టర్ రాజేష్ కుమార్ అడిషనల్ డైరెక్టర్‌కి తెలియజేశారు. అంతకు ముందు జిల్లా మలేరియా అధికారి " జాస్ స్పెషల్ ఆఫీసర్ " మనోరమ ప్రోగ్రామ్‌ను పర్యవేక్షించి కార్యక్రమం సజావుగాజరపాలనిఆమె డాక్టర్లు కు సూచించారు. జిల్లా మలేరియా అధికారి వెంట అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి వెంబడించారు. అడిషనల్ డైరెక్టర్ యంఎల్ హెచ్ పి లను, ఏయన్ యంలను,ఆశాకార్యకర్తలను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ నూటనలభై కోట్ల కుటుంబాలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని, వైఎస్ ఆర్ కంటి వెలుగు ద్వారా అవ్వతాతలకు, కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు పంపిణి చేశారని, సొంత ఊరిలోనే ప్రాథమిక వైద్య సేవలు రెండు కోట్ల 10 లక్షల మందికి ప్రాథమిక చికిత్సలు చేసినట్లు డాక్టర్ అనిల్ కుమార్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చాపాడు వైద్యాధికారులతో పాటు మండల అభివృద్ధి అధికారి శ్రీధర్ నాయుడు, మండల అధ్యక్షుడులక్షుమయ్య,స్థానిక సర్పంచ్ కిశోర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ మహాదేవ్ యాదవ్, ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ బాబురెడ్డి, సరస్వతి,హెల్త్ అసిస్టెంట్స్, రమేష్, భాస్కర్,యం ఎల్ హెచ్ పి లు, ఏయన్ యం లు ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నియోజవర్గ ప్రజలు ఆనందంగా జీవించాలి

## – అంకాలమ్మ తిరునాల్లో అమ్మవారిని వేడుకున్న భూపేష్ రెడ్డి



అంకాలమ్మను దర్శించుకున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నియోజవర్గంలోనిమైలవరం మండలం నక్కొని పల్లె పంచాయితీ పరిధిలోని బుచ్చంపల్లె గ్రామంలో అంకాలమ్మ తిరునాళ్ళ సందర్భంగా జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజక వర్గ ప్రజలు ఆనందంగా జీవించాలని కోరుకున్నారు 24 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో ఆ తల్లి దయతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అమ్మవారిని వేడుకున్నాడు అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరిని కలిసి తెలుగుదేశం పార్టీకిసపోర్ట్‌చేయాలని వేడుకున్నాడు.ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండలఅధ్యక్షుడునాగేశ్వర రెడ్డి, కొండయ్య యాదవ్, దేవగుడి యూత్, పాపి రెడ్డి,రామ స్వామి,వరుణ్, లక్ష్మణ్ నాయక్, రామయ్య,లింబు నాయక్,రామయ్య నాయక్, కాటామయ్య నాయక్,రాజు నాయక్, తిరుమల రెడ్డి,భాస్కర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి,భూపాల్ రెడ్డి,లక్ష్మిరెడ్డి,శివారెడ్డి,తిరుమలరెడ్డి, పక్కిరా,దస్తగిరి, నారపురెడ్డి, శ్రీనివాసులు, మళ్ళి ఖర్జున, లక్షుమయ్యా, తెలుగుదేశంనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోగులందరికీ వైద్యసేవలు అందించాలి: డిఎంహెచ్ఓ నాగరాజు



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** రోగులందరికీ వైద్య సేవలు అందించాలని డి.ఎం.హెచ్.ఓ నాగరాజు తెలిపారు. సిద్ధవటం మండలంలోని బొగ్గిడివారి పల్లె గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కో – ఆప్షన్ సభ్యులు సయ్యద్ సయ్యద్ నూర్ ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య పరీక్షలకు వచ్చిన పేషెంట్లు వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మొదటి విడతలో జరిగిన జరిగిన ప్రోగ్రాం పేషెంట్లు బాగా వచ్చారని, రెండో విడతగా జరుగుతున్న కార్యక్రమంలో పేషెంట్లుగా సంఖ్య పెరిగే విధంగా కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లాలో 17 మండలాల్లో ఈ ప్రోగ్రాం మొదలుపెట్టామని పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందడానికి జిల్లా స్థాయిలో ఉన్న వైద్యులు నియమించామని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా కృషిచేసి పేషెంట్ల సంఖ్య పెంచడానికి ఆశా వర్కర్లు, వాలంటీర్లు, వైద్య సిబ్బంది సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ పులిరామ్ సింగ్ డాక్టర్ శివకుమార్ ఆర్డబ్ల్యూఎస్‌వర్క్‌ఇన్స్పెక్టర్ శివయ్య, గ్రామపంచాయతీ సెక్రటరీలు సుజాత, లక్ష్మీ నరసయ్య,



వీఆర్వోలు గౌస్ బాషా, రేణుక, గ్రామ సచివాలయ సిబ్బంది వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు, వైసిపి ప్రజాప్రతినిధులు మండల కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్‌సయ్యద్‌నూర్,ఎంపీటీసీసభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ శోభన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి, నేకనాపురం సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి బాలయ్య, వైఎస్ఆర్ పార్టీ నాయకులు మల్లేశ్వర్ రెడ్డి, బొగ్గిడి శివరామి రెడ్డి, సుధాకర్, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలి : మా రెడ్డి జయ భరత్ రెడ్డి



**తొండూరు మేజర్‌న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి గ్రామీణ ప్రాంతాల్లో సంపాదన సృష్టించి ప్రజలకు పంచాలంటేఅది చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సోదరుడు మారెడ్డి జయభరత్ రెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం లోని ఉడవగండ్ల గ్రామంలో బాబు షూరిటీ–భవిష్యత్తుగ్యారెంటీకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ–జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ రోజు ఏ గ్రామంలో చూసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కన్పిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడి కృషే అన్నారు. గ్రామాలలో సంపాదను సృష్టించి ప్రజలకు పంచాలంటే అది చంద్రబాబునాయుడు తోనే బీటెక్‌రవితోనేసాధ్యమని అందుకోసమే చంద్రబాబు నాయుడుకు గ్రామాల్లో ప్రజా ఆదరణ పెరుగుతోందన్నారు. మనం అందరం సమిష్టి కృషితో టీడీపీవిజయానికికృషిచేస్తూ, సీఎంగా చంద్రబాబు నాయుడు ను గెలిపిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తొండూరు మండలటీడీపీ ఇంచార్జ్ శివ మోహన రెడ్డి.కంచిరెడ్డి ఉడవగండ్ల టీడీపీ నాయకులు గవేంద్ర రెడ్డి, గంగసేఖర్ రెడ్డి, విశ్వనాథ రెడ్డి, తొండూరు మండల టీడీపీ నాయకులుఇనగళూరుబాబు రెడ్డి, బైరెడ్డి గంగాధర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, మల్లెల నాగిరెడ్డి, సుబ్బారెడ్డి,బాలాగంగి రెడ్డి, రామాంజనేయులు రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి.చంద్ర మోలిశ్వర రెడ్డి.నాగిరెడ్డి.రామసురారెడ్డి.గంగయ్య. రవికుమార్ రెడ్డి.జగన్ రెడ్డి.నగంజనేయ రెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు...





**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలములోని టీ చాకిబండ పిహెచ్‌సి ఆధ్వర్యంలో మల్లూరులో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు మంగళవారం అధిక సంఖ్యలో పేషెంట్లు తమ వివిధ రోగాలను డాక్టర్లు తెలిపారు. మల్లూరులో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు డాక్టర్లు రియాజ్. డాక్టర్ రఫీ ఉల్లా బేగ్. డాక్టర్ స్పెషలిస్ట్ రెడ్డి నరేష్. డాక్టర్ శ్రావణి డాక్టర్లు మంగళవారం 312 మంది పేషెంట్లను తమ తమ అనారోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు వారికి తగిన మందులు ఇంజక్షన్లు పంపిణీ చేసినట్లు డాక్టర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నజీర్ తో పాటు ఏఎన్ఎంలు హెడ్ నెస్‌లు ఆశ వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నట్లు డాక్టర్ రియాజ్ తెలిపారు.

## తహసీల్దార్ చేతుల మీదుగా 2024 ఎంపీజే నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నజీర్ అహ్మద్ చేతుల మీదుగా మంగళవారం ఎంపీజే 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీజే ఒక మంచి సంస్థ ప్రజల పక్షాన పోరాడే సంస్థ అని కొనియాడారు. ఎంపీజే వారి నూతన క్యాలెండర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషదగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంపీజే రాష్ట్ర కార్యదర్శి సలీం,జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, కార్యదర్శి అస్లం, సహాయ కార్యదర్శి రవి, సభ్యులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య సూత్రాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

– ఫిట్ ఇండియా ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన్ సూచన



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆరోగ్యం పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని ఫిట్ ఇండియా ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన్ సూచించారు.మంగళవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారి పవన్ మాట్లాడుతూ ప్రస్తుతం తీరికలేని జీవన విధానంతో ప్రజలు తీవ్రఒత్తిడికి లోనవుతున్నారన్నారు.దీంతో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృత్యువాత పడుతున్నారన్నారు.ప్రశాంతమైన జీవితం,మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చునన్నారు.అదేవిధంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థునులు కళాశాలకు వచ్చే ముందు ఆహారం చేసి రావాలన్నారు.పరిసరాల పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ ఫిట్ ఇండియా ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన్ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు అమూల్యమైన సలహాలనుఇచ్చారన్నారు.ఇది విద్యార్థినిలకు ఎంతో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శివపార్వతి దేవి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సేగు రెడ్డెప్ప రెడ్డి ఇతర అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరు ఒక వరం లాంటిది...

ఎంపీ మిథున్ రెడ్డి



**పీలేరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి పట్టాల మంజూరు ఒక వరం లాంటిదని వారికి ఎంతో కొంత సహాయం చేయాలని తలచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెనువెంటనే జీవో నెంబర్ 535 తెచ్చారని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథన్ రెడ్డి తెలిపారు వార్తాపరంగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న జర్నలిస్టులకు కొంత సహాయం చేయాలని ఉద్దేశంజగనన్నకు ఆలోచన వచ్చిన వెంటనే జీవోను విడుదలచేశారని కొన్ని పత్రికలు ప్రభుత్వ విధానాలను ఉన్నదిఉన్నట్టుగా కాకుండా వక్రీకరిస్తు రాస్తూ ఉన్నప్పటికీ నీ ఆయన పట్టించుకోలేదని 1952 నుండి ఎంతో ముఖ్యమంత్రులు ఈ రాష్ట్రాన్ని పాలించాలని ఒక్కరు కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడ లేదనిపేద బడుగు బలహీన వర్గాల ఆర్థిక అబివృద్ధికి గత 56 నెలలలో లెక్కలేనన్ని సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిఅమలు చేస్తున్నఘనత దేశం లోనే ఇతర రాష్ట్రాల కన్నా ఈ ఘనత జగనన్నకేదక్కిందనిఒక్కొక్క జర్నలిస్టులకుమూడు సెంట్లుజాగాను మంజూరుచేయడంతోను40% జర్నలిస్టులు భరిస్తే 60 శాతం ప్రభుత్వం భరిస్తుందని అర్హులైన వారందరికీ పట్టాలు మంజూరుకు జిల్లా కలెక్టర్ల సారథంలో సర్వే పనులు త్వర త్వరగా జరుగుతున్నాయనిఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు.

## రాజు మృతికి ఎమ్మెల్యే సంతాపం..

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు రాజు మృతికి కమలాపురం శాసనసభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు, మంగళవారం ఆయన భౌతిక కాయని సందర్శించి నివాళులు అర్పించారు . విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని, రాజు బంధువులను పరామర్శించారు..



## భావితరాలకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** భావితరాలకు ఆడుదాం ఆంధ్ర ఆదర్శంగా నిలుస్తోందని, ప్రతిష్టాత్మకంగా గ్రామీణ యువతతో క్రీడల పైన ఉత్సాహం పెంచేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పులివెందుల మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు.ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలోబాగంగా మంగళవారం క్రీడా పోటీలను మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డి స్థానిక ధ్యాన్ చంద్ క్రీడా మైదానంలో ప్రారంభించారు. కార్యక్రమంలోపార్నపల్లి కౌన్సిలర్ కిషోర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పౌర సరఫరాల అధికారి ఆకస్మిక తనిఖీ



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పౌరసరఫరాల అధికారి రఘురాం మంగళవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని పౌరసరఫరాల గోదాము మరియు డీలర్ షాపులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన లక్కిరెడ్డిపల్లి మండలంలోని నందివాండ్లపల్లి చౌక దుకాణాన్ని మరియు లక్కిరెడ్డిపల్లి టౌన్ నందు బాబు చౌక దుకాణాల పంపిణీ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వంఅందిస్తున్న పోషక విలువలు కలిగిన బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తున్నదని వీటిని ఎవరు అమ్మకూడదని, లబ్ధిదారులు ఎవరైనా అమ్మితే రేషన్ కార్డులు రద్దు చేస్తామని అన్నారు.అనంతరం మంజుల డెకరేషన్ షాప్ వారుగృహాలకు వినియోగించే వంటగ్యాస్ సిలిండర్ నుండి 5 కేజీల సిలిండర్ గ్యాస్ నింపడాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారి గుర్తించి గ్యాస్ సిలిండర్ సీజ్ చేసివారిపైకేసునమోదు చేస్తున్నట్లు తెలిపారు.ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ ఉస్మాన్ సాబ్, గోదాము ఇంచార్జి మల్లికార్జున బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీతోనే బెస్తల అభ్యున్నతి సాధ్యం

– బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు బొంబాయి దుర్గా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** చంద్రబాబు నాయుడుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని బెస్తల భరోసా బాట కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొంబాయి దుర్గా అన్నారు.మంగళవారం అన్నమయ్య పార్లమెంట్ రాయచోటి నియోజకవర్గం కేసాపురం గ్రామపంచాయతీ,రెడ్డివారిపల్లె,కలిబండ పంచాయతీ,బెస్తపల్లెల్లో బెస్త కులస్తులతో సమావేశాలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీ బెస్తల భరోసా బాట కార్యక్రమాన్ని మాజీ మంత్రి,బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు టీడీపీ బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అధ్వర్యంలో బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు చంద్రశేఖర్,జిల్లా అద్యక్షులు బొంబాయి దుర్గా,శ్రీపతి హరి,జిల్లా సభ్యులు సాంబశివయ్యల అధ్యక్షతన జరిగిన సమావేశంలో బెస్త సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు బొంబాయి దుర్గా మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు నాయకత్వంలో జరిగిన సంక్షేమ పథకాలను వివరిస్తూ చైతన్య పరిచారు.ప్రస్తుతం జగన్ రెడ్డి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలపై వివరించే కరపత్రాలను విడుదల చేశారు.వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే బెస్తలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందన్నారు.అన్ని రకాలుగా బెస్తలకు మేలు జరుగుతుందని చెప్పారు.అలాగే భవిష్యత్ గ్యారంటీ మిని మేనిఫెస్టో పథకాలపై అవగాహన కల్పిస్తూ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెస్త నాయకులు చాపల సుబ్బ రాయుడు,ఆవుల వెంకటేష్, పోలిసాయి,ఆవుల నాగరాజ, హరినాథ్, దశరథ,శ్రీను,రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

అనుమానపధస్థితిగా కేసు నమోదు



**వల్లూరు మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన వల్లూరులోని పొలాల వద్ద ఉన్న ఈద్గాదగ్గరలోవేపచెట్టుకు పొట్లి అన్నిమేష్(16) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం సమాచారంతెలుసుకున్నవల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు అలాగే కమలాపురం సిఐ రామకృష్ణారెడ్డి మృతి దేహాన్ని పరిశీలిం చారు పోలీసులు. ఉరి వేసుకున్న అన్నిమేష్ కొప్పోలిగ్రామం ఎస్సీ కాలనీకి చెందిన వ్యక్తిగా గుర్తించారు.ఈ సంఘటనపై వివరాలు తెలియాల్సి ఉంది.ఆత్మహత్యకుగలకారణాలపైపోలీసులు ఆరా తీస్తున్నారు అనుమానాపద స్థితిలోఏమైనామృతిచెందాడఅనే కోణాలపై కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు

## నిధులు ఇస్తే నిరంతరాయం లేకపోతే నిర్లక్ష్యం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలి రాపూరు రోడ్డు మార్గంలో భాకరాపురానికి రెండు కిలోమీటర్ల దూరంలో కరెంటు స్తంభానికి తీగల అల్లుకుని తీవ్ర ప్రమాదగంటికలు హెచ్చరిస్తున్న విద్యుత్ శాఖ వారు కనీసం వాటిని తొలగించక పోవడంఆచుట్టుపక్క ప్రాంతాలకు వెళ్ళవలసిన ప్రజలు భయాందోళనవ్యక్తం చేస్తున్నారు .చెట్టుకు మల్లెతీగను అల్లే విధంగా కరెంటు స్తంభానికి తీగల అల్లుకు పోతూ ఉంటే విద్యుత్ శాఖ వారు ఆ పరిసర ప్రాంతాలకు వెళుతున్నారా లేదా ఆశ్చర్యం కలిగిస్తుంది ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ దృష్టి పెట్టకపోవడం బాధాకరమని సంబంధిత గ్రామాలప్రజలుతీవ్రఆందోళన వ్యక్తం చేస్తున్నారు . ప్రభుత్వం నుంచి గాని మరే మార్గం నుంచి నైనా నిధులు ఉంటే మాత్రమే పని చేస్తాం లేకపోతే ఇలా నిర్లక్ష్యంగా ఉంటుంది అనే నానుడి విద్యుత్ శాఖ వారికి వర్తిస్తుందేమోఏది ఏమైనాప్పటికీ ఇలాంటి సంఘటనలుప్రమాదాలు జరగక ముందే చర్య తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధి కారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ వారికైనా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## వడ్డెర కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం

6లక్షల ఎంపీ నిధులు మంజూరు – భూమి పూజ చేసిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



**కమలాపురం మేజర్ న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని వడ్డెర కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం కమలాపురం శాసన సభ్యులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ రోడ్డు నిర్మాణానికి రూ 6 లక్షలు ఎంపీ నిధులు మంజూరు చేయించారు. రోడ్ల నిర్మాణం పటిష్టంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. కమలాపురం నగర పంచాయతీ పరిధిలో కోట్లాది రూపాయలతో ఆసుపత్రి ఆధునీ కరణ ఇంకా సైడ్ డ్రైనేజీ, రోడ్లు తదితర అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపట్టినట్లు తెలిపారు, ఈ సందర్భంగా కాలనీ ప్రజలు రవీంద్రనాథ్ రెడ్డికి ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలి పారు, ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఉత్తమారెడ్డి, నగర పంచాయతీ వైస్ చైర్మన్ మారుజోళ్ల శ్రీనివాసులు రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, జడ్పీ సభ్యులు సుమిత్ర రాజ శేఖర్ రెడ్డి, ఉప మండల అధ్యక్షులు కేశవరెడ్డి, సి ఎస్ నారాయణ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ పుల్లారెడ్డి, మహమ్మద్ సాదిక్, మైనారిటీ కార్పొరే షన్ సభ్యులు హితాయతుల్లా (యస్. ఆర్.టి), వేమారెడ్డి వేణు గోపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాజోలి నిఖిల్ రెడ్డి, పైడేలలక్ష్మీనారా యణరెడ్డి, ఆర్.వివెంకట సుబ్బయ్య, సురేష్ యాదవ్, నాగేంద్రాయాదవ్‌లు పాల్గొన్నారు..



## ఎంపి అవినాష్‌రెడ్డిని కలిసిన ముడమాల ప్రభాకర్ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కలసపాడు వైసిపి పార్టీ కార్యాలయంలో కడప ఎంపీ అవినాష్ రెడ్డిని అట్లూరు మండల వైసిపి అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అట్లూరు మండల వైసిపి నాయకులు కలిసి 2024 వ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వైయస్ జగన్ ఫోటోతో కూడిన10కిలోలకేక్‌కట్‌చేసిశాలువా కప్పి గజమాలతో సన్మానించారు అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టి కి మండల ప్రధాన సమస్యలు ఐన సోమశిల ముంపు గ్రామాలైన ఆకుతోటపల్లి, చింత వాళ్ల పల్లె ,ఈశ్వర్ బోట్లపల్లె, చెలంగారె పల్లె నష్టపరిహారం పై ఎంపీ అవినాష్ రెడ్డి తో వైసిపి మండల అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు , ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రామకృష్ణారెడ్డి, స్టేట్ ఫారెస్ట్ డైరెక్టర్ మల్లికార్జు రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, జిల్లా పశు సంవర్ధ శాఖ అధ్యక్షుడు మాధవరెడ్డి, సచివాలయ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి పెంచల్ రెడ్డి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


## సమాజ సేవలో పోలు ఓబుల్ రెడ్డి



పోలు ఓబుల్ రెడ్డికి భజన బృందం సభ్యులు సన్మానం

**కడప మేజర్‌న్యూస్ :** ఒకవైపు ఆధ్యాత్మిక భావాలతో ప్రజలను ముందుకు నడిపించడం సమాజసేవలో పోలుఓబుల్ రెడ్డి సేవలు అభినందనీయమని శ్రీరామ స్వరాజ్య భజన బృందం సభ్యులు అన్నారు. కొత్త ఏడాదిలోకి అడిగిడుతున్న సందర్భంగా శ్రీరామ స్వరాజ్య భజన బృందం అధ్యక్షులు పోలు ఓబుల్ రెడ్డిని ఘనంగా సన్మానించారు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, రావులపల్లె గ్రామంలోని మహిళలు ప్రజలకు భక్తి భావం పెంపొందించే విధంగా భజన కార్యక్రమాలు నేర్పించడం తనకు ఉన్నదాంట్లో సమాజ సేవకు ఖర్చు చేస్తున్నారు, ఎన్నో

ఆధ్యాత్మిక గురువుకు వందనాలు..

సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకున్న పోలు ఓబుల్ రెడ్డిని ఆ చుట్టుపక్కల గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు, ఈ అభినందన కార్యక్రమంలో ఆయనశిష్యులురామచంద్రారెడ్డి,సుబ్బారెడ్డి, హరికృష్ణ, సుగుణ, సుజాతమ్మ, గంగమ్మ, నాగమ్మ, చిన్న తల్లి, నాగ మల్లమ్మ,శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..



పోలు ఓబుల్ రెడ్డిని సన్మానిస్తున్న కూన ఈశ్వర్ రెడ్డి..

## వార్డు ప్రజల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యత

– 14 వార్డు కౌన్సిలర్ షేక్ షబానా,ఎస్.ఏ.కరీముల్లాలు వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వార్డు ప్రజల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానా పేర్కొన్నారు.మంగళవారం సచివాలయం నందు సిబ్బందితో వార్డు కౌన్సిలర్ షేక్ షబానా,అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లాలు సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా వార్డులో జనవరి నెల పెన్షన్ల పంపిణీ,కొత్త పెన్షన్ల మంజూరు,తాగునీటి సరఫరా,గృహ నిర్మాణం,వీది దీపాలు,ప్రజల ఫిర్యాదులు వాటి పరి ష్కారాలు తదితర అంశాల పురోగతిపై ఆరా తీశారు.అలాగే వార్డులో ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. స్నేహపూర్వక వాతా వరణంలో సచివాలయ సిబ్బంది ప్రజలకు సేవలు అందించాలని కోరారు.14వ వార్డు పట్టణంలో అందరికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి వార్డులో అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ హరిప్రసాద్ రెడ్డి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# మంగళగిరి టిడిపి జయహో బీసీ సదస్సుకు తరలిరండి

– చమర్తి జగన్మోహన్ రాజు,పి.సురేంద్ర యాదవ్ పిలుపు





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ నెల 4వ తేదీ అనగా (గురువారం) టిడిపి బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన జయహో బీసీ సదస్సును జయప్రదం చేయాలని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు,రాజంపేట పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీసీ విభాగాన్ని సమాయాత్తం చేయడమే లక్ష్యంగా ఈ సదస్సు జరుగుతుందన్నారు. కావున రాజంపేట పార్లమెంట్ పరిధిలోని గ్రామ,మండల,నియోజకవర్గ జిల్లా,రాష్ట్రస్థాయి బిసి కమిటీల నాయకులు,పార్టీ ముఖ్య నాయకులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సంక్రాంతి సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను యువత సద్వినియోగం చేసుకోవాలి

కలసపాడు మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కలసపాడు లో సంక్రాంతి పండుగ శుభవేళ సందర్భంగా కలసపాడు మండల యూత్ ఆధ్వర్యంలో కలసపాడు మెగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ నెల 8 వ తేది నుండి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని యూత్ కమిటీ నాయకులు ప్రతినిధులు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే టీములు ఈనెల ఆరవ తేదీలోపు వివరాలను తెలియజేస్తూ ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు , ద్వితీయ బహుమతి 20వేల రూపాయలు గా నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు. టోర్నమెంట్లో పాల్గొనేవారు సమగ్ర విచారణ కొరకు 9553076115బిబి8328668723, పై ఫోన్ నెంబర్ల ద్వారా సమాచారాన్ని తెలుసుకోవాలని తెలిపారు ..

## దున్నపోతుకు వినతిపత్రం అందిస్తూ అంగన్వాడీల వినూత్న నిరసన

**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని గత 22 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం ఎలాంటి స్పందన చూపించకపోవడంతో మంగళవారం లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు దున్నపోతుకు వినపత్రం సమర్పించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడు 22 రోజులుగా అంగన్వాడి కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేయబడుతున్న ప్రభుత్వం స్పందించకపవడం దారుణమని, పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ అక్క చెల్లెమ్మలకు తెలంగాణ ప్రభుత్వం కంటే వెయ్యి రూపాయలు వేతనాలు అదనంగా పెంచుతామని నాలుగున్నర సంవత్సరం గడుస్తున్న నోరు మెదపడం లేదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి 5 లక్షల రూపాయలు కనీస వేతనాలు 26వేల రూపాయలు ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ వేతనంలో సగం ఇచ్చేవరకు సమ్మె కార్యక్రమం విరమించే ప్రసక్తి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి, కార్యదర్శి ఓబులమ్మ, లక్కిరెడ్డిపల్లి,రామాపురం, గాలివీడు మండలాల అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# 8వ రోజు మున్సిపల్ కార్మికుల నిరసన



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల నిరవధిక సమ్మె 8 వరోజు కొనసాగింది. రాష్ట్రంలో గాని కేంద్రంలో గాని సుప్రీంకోర్టులు గాని చెబుతున్నాయని, కుటుంబాలు మూడు పూటలా తినాలంటే పౌష్టికాహారం ఉండాలంటే కనీస వేతనాలు 26 వేల రూపాయలు వుండాలని, కానీ 15,000, 12,000 ఇస్తే ఏం తిని బతకాలని కార్మికులు ప్రశ్నించారు. మంగళవారం పచ్చని ఆకులు తిని నిరసనవ్యక్తం చేస్తున్న పొద్దుటూరు యూనియన్ నాయకులు కార్మికులు 220 మంది మున్సిపల్ కార్మికుల అందరంకూడావిధులు బహిష్కరించి స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగాగౌరవఅధ్యక్షులు సత్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి సాల్మన్ మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.మున్సిపల్‌కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆప్కాస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, నేటి ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,రిటర్మెంట్‌బెనిఫిట్ఐదు లక్షలు రూపాయలు ఇవ్వాలని, ప్రతినెల 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని,జీవోనెంబర్‌సెవెన్ ప్రకారం క్యాబ్ డ్రైవర్లకు 18500 జీతం ఇవ్వాలి. ఆరు నెలల పెండింగ్ వేతనాలుఇవ్వాలని,కరోనాలోతీసుకున్న కార్మికులకు. ఆప్కాసులో కలపాలి వారికి వేతనాలు పెంచాలని, చనిపోయినకార్మికులస్థానంలోతొందరగా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు మద్దతుగా సిఐటియుజిల్లాఅధ్యక్షులుశ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ ధర్నాలో పట్టణ అధ్యక్షులు చంటి, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, గురమ్మ, రమాదేవి, నీతమ్మ, శాంతి, మరియమ్మ, నరసమ్మ, అన్నపూర్ణ, మోహన్, ఓబయ్య, సురేషు, జాకోబు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు చదువుల బాబుకు ఆహ్వానం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఈ నెల 5,6,7తేదీల్లో ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో గైట్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తగా పాల్గొనవలసిందిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబుకు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ మేరకు గిన్నీస్ బుక్ ప్రపంచ రికార్డ్స్ గ్రహీత డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానం, ప్రయాణం టికెట్లను పంపారు

# తమ సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో 22 రోజుల నుంచి ఆందోళన దానిలో భాగంగా పాత బస్టాండ్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి రాజీవ్ సర్కిల్లో రాస్తారోకో నిర్వహించడం జరిగింది అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వము 22 రోజుల నుంచి అంగన్వాడీల సమ్మె చేస్తుంటే దానికి పరిష్కార మార్గము చేయకుండా మొండిగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్వాడీల పట్ల సానుకూలంగా సమస్య పరిష్కరించాలని వారు అడుగుతున్న 26 వేల వేతనాలు ఇవ్వాలని లేని పక్షంలో రేపు మూడో తారీఖున కడప కలెక్టర్ ఆఫీసు వద్ద ఆందోళన తీవ్రంగా ఉంటుం దని వెంటనే మా సమస్య పరిష్కరించాలని కోరారు ఈ రోజున నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 26,000 ఇస్తే కానీ ఆ కుటుంబం గడవదని మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు.ప్రభుత్వముసమస్యను పరిష్కరించకుండామొండిగాముందుకెళితేమార్చిలోఈ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతామని హెచ్చరిం చారు. ఈ రాస్తారోకోలో అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి రాజి రాణి సువార్తమ్మ సునీత విజయ పద్మ నిర్మల సుబ్బలక్షు మ్మ మరియు అర్బన్ అంగన్వాడీలు పాల్గొన్నారు ఈ ధర్నాకు మద్దతుగా ఎంపీజే అధ్యక్షుడు హుస్సేన్ బాషా ఎంపీజే రాష్ట్ర నాయకులుసలీంభాషకాంగ్రెస్ జిల్లా ప్రతినిధి వెంకట సుబ్బారావు, సిఐటియు నాయకులు పి శేఖర్ రాఘవ చంటి రవి అంగన్వాడీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాటు సారా విక్రయిస్తున్న నిందితుడు అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్ న్యూస్ :** నాటు సారా విక్రయిస్తున్న నిందితున్ని నిమ్మనపల్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి ఎస్సై రామకృష్ణ కథనం.. మండలంలోని ముస్టూరు గ్రామం దిగువపల్లెకు చెందిన మంజునాథ్ (37) గత కొంత కాలంగా నాటుసారా తయారుచేసి స్థానికులకు విక్రయిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఈమేరకు సిబ్బందితో వెళ్లి మంజునాథ్ ఇంట్లో సోదాలుజరిపగా 20లీటర్ల సారా పట్టుబడిందని చెప్పారు. ఈ కేసులో నిందితున్ని అరెస్టుచేసినట్లు తెలిపారు

## పిట్టావాండ్లపల్లిలో పేకాట ఆడుతున్న నలుగురు అరెస్ట్



**నిమ్మనపల్లి మేజర్‌న్యూస్ :** పిట్టావాండ్లపల్లెలో పేకాట ఆడుతున్న నలుగురిని నిమ్మనపల్లి పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మంగళవారం ఎస్సై రామకృష్ణ మీడియాకుతెలిపిన వివరాలుమేరకు.. మం డలంలోని పిట్టావాండ్లపల్లి సమీపంలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నట్లు ముందస్తు సమాచారం అందిందన్నారు. సిబ్బందితో పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి నలుగురు జూదరులను పట్టుకుని అరెస్టు చేసినట్లు చెప్పారు. వారివద్ద 2,300 సీజ్ చేశామన్నారు.

# ఉయ్యాలవాడ, బుడ్డా విగ్రహాల ఏర్పాటుకు వినతులు



**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడి ఉరికంభం ఎక్కిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, మహాదాతగా పేరుగాంచిన బుడ్డా వెంగళరెడ్డి కాంస్య విగ్రహాలను కడప నగరంలో ఏర్పాటు చేయాలని రేనాటి సూర్యచంద్రుల విగ్రహ ఏర్పాటు కమిటీ నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక మానస ఇన్ హోటల్‌లో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర సుందరీకరణలో భాగంగా కూడళ్లను అభివృద్ధి చేయడం అభినందనీయమేనన్నారు. అయితే జంతువులు, పక్షుల బొమ్మలకు బదులు జిల్లాకు కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిన ఉయ్యాలవాడ, బుడ్డా విగ్రహాలు ఏర్పాటు చేయడం భావితరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. నగరంలోని రైతు బజారు, ఐటీఐ సర్కిల్, కలెక్టరేట్‌కు వెళ్లే చోట ఉన్న రాజీవ్‌మార్గ్ ప్రవేశించే ప్రాంతం, బిల్టప్ సర్కిల్ లాంటి ప్రదేశాల్లో ఏదో ఒకచోట విగ్రహాలు ప్రభుత్వం నెలకొల్పాలని కోరారు. విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కోరుతూ ఈనెల 7వ తేదీలోపు నగర మేయర్ సురేష్‌బాబు, కార్పొరేటర్లు, కమిషనర్, డిప్యూటీ సీఎం అంజద్‌బాష, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రతిపక్ష పార్టీల నేతలను కలిసి వినతిపత్రాలు సమర్పించాలని నిర్ణయించామన్నారు. ఈనెలలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ బాడీ సమావేశంలో ఈ మేరకు తీర్మానం ఆమోదించాలని విన్నవించారు. అలా కాని పక్షంలో ఆందోళనలకు సిద్ధపడాల్సి వస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంటాక్ జిల్లా కన్వీనర్ లయన్ మానస కె. చిన్నపరెడ్డి, యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, కేసీ కెనాల్ కడప డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ దేవగుడి చంద్రమౌళీశ్వర రెడ్డి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కడప నగరంలో కాంగ్రెస్ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి



**కడప సెవెన్ రోడ్స్ మేజర్ న్యూస్ :** నగరంలోని 50 డివిజన్లు బలోపేతం దిశగా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విష్ణు ప్రియతమ రెడ్డి తెలిపారు మంగళవారం, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కడపలో ఏర్పాటుచేసిన కడప అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన 50 డివిజన్ల ఇన్చార్జిల సమావేశం నగర అధ్యక్షులు వై. విష్ణు ప్రితమ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు మాట్లాడుతూ డివిజన్ల వారీగా వార్డు కమిటీలను, బూత్ కమిటీలు నియమించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలోకి మహమ్మద్ అలీ ఖాన్ (42 డివిజన్) అన్వర్ భాష (43 డివిజన్) ఫైరోజ్ ఖాన్ (41 డివిజన్) ఫరీదుద్దీన్ ఖాన్(44 డివిజన్), క్రాంతి (15 డివిజన్) సునీల్ కుమార్ రెడ్డి (10 డివిజన్) చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, పిసిసి ఉపాధ్యక్షులు బండి జకరయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, పిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, పిసిసి డెలిగేట్ పొట్టి పాటి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోపూరు వెంకట రమణారెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లెం విజయ భాస్కర్, ఆరీప్, సమాచార హక్కు చట్టం రాష్ట్ర చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య, కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మొహిద్దీన్ ఖాన్, రహమతుల్లా ఖాన్, ఇబ్రహీం, శ్రీనివాసులు, జిలాన్ భాష, అబ్దుల్‌రసూల్, నాగరాణి,ఖాదర్ ఖాన్, శ్యామలాదేవి, లావణ్య సురేష్ బాబు, కేశవరావు సూర్యుడు, ప్రసాద్ గౌడ్, ప్రసన్న కుమార్, తాజ్ అహ్మద్, పాలగిరి శివ, సాంబశివుడు, హబీబుల్లా, చంద్ర, హరిప్రసాద్, ఆనంద్ కుమార్, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా హబ్‌గా జూనియర్ కళాశాల అవరణం



**వీరబల్లి మేజర్ న్యూస్ :** వీరబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణాన్ని క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే దిశగా కడప లివిన్ డయగ్నోస్టిక్ ఎండి గాలివీటి వివేకానంద రెడ్డి చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి యేటా సంక్రాంతి పురస్కరించుకుని జరిపే క్రికెట్ గ్రౌండ్ కోసం సుమారు 8 లక్షలు వెచ్చించి అవరణాన్ని చదును చేయించి గ్రౌండ్ నెలకొల్పారు. ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి మాట్లాడుతూ యువ క్రీడా కారులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకుంటామని అలాగే ఉత్తమ ప్రతిభ కనపర్చిన క్రీడాకారులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందచేస్తామని వెల్లడించారు. వీరబల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది కలసి కాలేజ్ గ్రౌండ్ బాగాలేదని తమ దృష్టికి తీసుకురావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సుమారు రెండు నెలలుగా శ్రమించి రాళ్లను, మట్టి కుప్పలను పెకలించి మంచి మోడల్ గ్రౌండ్‌గా తయారు చేశామన్నారు. భవిష్యత్తు లో వాకింగ్ ట్రాక్ నిర్మించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జనవరి 3వ తారికు నుంచి మాజీ జడ్పీటీసీ దివంగత రామకృష్ణా రెడ్డి జ్ఞాపకార్థం రామకృష్ణా రెడ్డి మెమోరియల్ క్రికెట్ ప్రారంభం అయి సంక్రాంతికి ముగుస్తుందన్నారు. విఆర్డీఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సుమారు 8 లక్షలు వెచ్చించడం అభినందనీయమన్నారు. ఈ టోర్నమెంట్‌ను మండల నలుమూలల యువకులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలివీటి వీరనాగి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

# దున్నపోతుకు వినతిపత్రం అందించి : నిరసన తెలిపిన అంగన్వాడీలు



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్లలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియుఆధ్వర్యంలోయధావిధిగా22వరోజున సమ్మె జరిగింది. తదనాంతరం దున్నపోతకు వినతి పత్రం అందించి, అంగన్వాడీలు నిరసన సమ్మె కార్యక్రమాన్ని చేయడం జరిగింది .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాద్ మాట్లాడుతూ జీతం కోసం అంగన్వాడీలు 22రోజులుగా సమ్మె చేస్తూ ఉన్న పట్టించుకోని ముఖ్య మంత్రికి, అంగన్వాడీలు పెద్ద ఎత్తున దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి దున్నపోతుగా నిద్రపోతూ, దున్నపోతు మీద వాన పడిన చలనం లేని విధంగా ఉన్నారనీ అంగన్వాడీలు వాపోతున్నారన్నారు. 22 రోజులుగా అంగ న్వాడీలుసమ్మెలో దిగి సమ్మె చేస్తూ ఉన్నారు. కనీస వేతనం 26,000 కల్పించాలని పెన్షన్ గ్రాడ్యుయేట్ అమలు చేయాలని టిఏడిఏ, ఈఎస్ , పిఎఫ్ఇవ్వాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనివారుడిమాండ్ ఈ కార్యక్రమంలోసిఐటియు మండల నాయకుబొజ్జా.గురు య్యపోరుమామిళ్ల ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు దస్తగిరిమ్మ, జ్యోతిమ్మ లీలావతి స్వాతి రేణుక రమాదేవి శ్రీదేవి అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ నేత ఏబి బర్ధన్ 8వ వర్ధంతి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** పోరుమామిళ్ల పట్టణంలో మంగళ వారం సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి,కామ్రేడ్ ఎ.బి.బర్ధన్ చిత్ర పటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ నాయకులు వీరశేఖర్, మస్తాన్ లు మాట్లాడుతూ ఎ.బి.బర్ధన్, భారత దేశంలోని ప్రాచీన రాజకీయపార్టీ అయిన భారత కమ్యూనిస్టు పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేసారు. సంకీర్ణ రాజకీయాల శకంలో సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పార్టీని సమర్థవంతంగా నడిపించారు. సీపీఐ అనుబంధ కార్మిక సంఘం ఏఐటీయూసీకి అధ్యక్షుని గానూ పనిచేశారు. 1969, 1980 సాధారణ ఎన్నికల్లో నాగ్‌పుర్ నుంచి లోక్‌సభకు పోటీచేసి ఓడిపోయారు. 1990లో దేశ రాజకీ యాల్లో ప్రవేశించి, సీపీఐ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా ఎదిగారు. కాంగ్రెస్, భాజపాయేతర పక్షాలను థర్డ్ ఫ్రంట్ పేరుతో ఒక్క తాటిపైకి తీసుకురావడంలో బర్ధన్ విశేషంగా కృషి చేశారు. ఆ ప్రభుత్వంలో సీపీఐ చేరటంలోనూ బర్ధన్ పాత్ర కీలకమైనది. ఆ సర్కారులో ఇంద్రజిత్‌గుప్తా కేంద్ర హోంమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.. పదహారేళ్ల పాటు వరుసగా నాలుగు పర్యాయాలు పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగిన బర్ధన్.. 2012లో ఆ పదవి నుంచి వైదొలిగారు. ఆ తర్వాత కూడా పార్టీ సభ్యులకు మార్గదర్శనం కొనసాగించారు. మార్చి 2016 జనవరి 2 న తుదిశ్వాస విడిచారు. ఫాసిస్టు విధానాలకు ,మను వాదానికి వ్యతిరేకంగా లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఏకతాటిపైకి తెచ్చి భారత పార్లమెంటరీ ప్రజాస్వా మ్యాన్ని కాపాడటంలో ముందుండే వారన్నారు/ప్రధాన పాత్ర పోషించేవారన్నారు. విద్యార్థి , కార్మిక నేతగా, లౌకికవాదిగా , ఉత్తమ నాయకునిగా,గొప్ప సిద్ధాంతకర్తగా ఈ దేశంలో కమ్యూనిస్టు లెజెండ్‌గా పేరు పొందిన యోధుడుఈ కార్యక్రమంలో ఏరియా కార్యవర్గ సభ్యులుపివిరమణ,కేశవ,చెన్నయ్య,జిల్లా నాయకుడు ఇస్మాయిల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, ఇన్సాబ్ మండల కార్యదర్శి షేక్ మస్తాన్, చాంద్ భాషా, ఓబులేసు, యోహాన్, హన్ను, కరిముల్లా, సోహెల్, మున్నాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# బస్సుయాత్రకు వివిధ మండలాల నుంచి విచ్చేస్తున్న వైసీపీ నాయకులకు బోజనాలుకు స్థలం పరిశీలన

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో టోల్గేట్ నుండి బుధవారం జరగనున్న బస్సు యాత్ర జరుగనున్న నేపథ్యంలో వివిధ మండలాల నుంచి సామాజిక బస్సు యాత్రకు విచ్చేస్తున్న వైసీపీ నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు బోజనాలు స్థలమును ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. వచ్చిన వారందరికీ ఎవరికి కూడా ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వ విప్ శాసన సభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కార్యకర్తలుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పాల హేమనవర్మ, ఉప సర్పంచ్ తోట శివ సాయి,జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ ముద్దులూరి సుబ్బరామరాజు, మండల కన్వీనర్ సుధాకర్ రాజు, సర్పంచ్ బుడిగి శివయ్య, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని : సీఐటీయూ డిమాండ్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ మాట తప్పారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం 22వ రోజు భాగంగా ఆకులు తింటూ నిరసనలో పాల్గొన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలిపారు. అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు నిరసనలు తెలుపుతుంటే ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుందన్నారు, ప్రభుత్వం అంగన్వాడి సిబ్బందికి జీతాలు పెంచక సచివాలయ సిబ్బందితో పని చేయిస్తాను అని అనడం సిగ్గు చెటు అన్నారు. అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొడుతూ సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లను ఉపయోగించి ఉద్యమాన్ని నీరు గాడ్చాలన్న కుట్ర చేస్తుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దాదాపు 5,605 సెంటర్లు మినీ అంగన్వాడి సెంటర్ లుగా నడుస్తున్నాయని సెంటర్లకు హెల్పర్ లేకపోయినా వర్కర్ పనిచేస్తున్నారు. చాలా గ్రామాలలో గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు ఆహారాన్ని వండి పెట్టడం ప్రీస్కూల్ నడపడం వంటి అనేక సేవలందిస్తున్నారు. మినీ వర్కర్లు ఆయా ప్రాంతాలలో కూడా లబ్ధిదారులకు ఆహారాన్ని అంది స్తున్న వారి కష్టాన్ని ఈ ప్రభుత్వం గుర్తించలేదన్నారు. కావున వారందరిని గుర్తించి అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలనివారందరినీ పర్మినెంట్ చేయాలని ధరలకు అనుగుణంగా వైయస్సార్ పోషణ అమలుకు మెనూ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించేంతవరకు పోరాటంఆగదన్నారు. సంక్షేమ పథకాల గెలిపిస్తాయని బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కార్మికులు, కర్షకులు అదే బటన్ నొక్కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. అంతేకాక అంగన్వాడీలు పెట్టిన 10 డిమాండ్లలో కనీసం ముఖ్యమైన డిమాండ్లను నెరవేర్చకపోవడం ఆఖరికి ఎమ్మెల్యేల కార్యాలయాలు కలెక్టర్ ఆఫీస్ లో ముట్టడించిన దయ కలగలేదు కావున రేపు జరిగే కలెక్టరేట్లశాంతియుతనిరసనకార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్తలు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్, సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏసుదాస్, బాధ్యులు వినయ్ కుమార్ అంగన్వాడివర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాయకులు భాగ్యమ్మ ,లక్ష్మీదేవి, నర్సమ్మ, సుబ్బలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి దాతలు సహకారం తప్పనిసరి



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని రామాపురం రోడ్డు మార్గంలో నామాల గుట్టపై నిర్మాణంలో ఉన్న నూతన అయ్యప్ప స్వామి ఆలయం త్వరిత గతిన పూర్తి చేయడానికి అయ్యప్ప భక్తులతో పాటు దాతల సహకారం తప్పనిసరి అని బండన్న స్వామి తెలియజేశారు. మంగళవారం నామాల గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి అన్న స్వామి కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులతోపాటు అయ్యప్ప భక్తులతో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామాల గుట్టపై నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి సాక్షాత్తు శబరిమల అయ్యప్ప స్వామి ఈ గుట్టపై కొలువున్నాడు అని భక్తి భావంతో ప్రతి ఒక్కరూ అయ్యప్పను కొలవాలని ఆలయ నిర్మాణం పూర్తి చేసుకోవడంతో ఈ ఆలయం ఈ ప్రాంతంలో భక్తులతో విరాజిల్లుతుందని ఆయన పునరుద్ఘాటించారు. ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడానికి తన వంతు సహకారం అందిస్తానని ఈ ప్రాంతంలో ఉండే అయ్యప్ప భక్తులతో పాటు దాతలను కలుపుకొని ఆలయ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించేందుకు ఒక ప్రణాళికను సిద్ధం చేసేలా చూడాలని కమిటీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురు స్వాములు గంగరాజు ,వెంకటేష్, నాగేంద్రబాబు, కొండూరు గంగాధర్ రాజు, సుధీర్ కుమార్, గాలివీటి సురేంద్రారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ముపాల నరసింహారాజు, పద్మేష్, భజన నాగరాజు, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష విజయవంతం జగనన్న సురక్ష పథకంలో 11 రకాల ధ్రువీకరణ పత్రాలు పంపిణీ



**కాశినాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని గంగనపల్లి గ్రామపంచాయతీ సచివాలయం దగ్గర జగనన్న సురక్ష ప్రోగ్రాంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమానికి అద్భుతమైన స్పందన లభిస్తోందని అన్నారు గంగనపల్లి. గ్రామ పంచాయతీలోని హెల్త్ సెంటర్ దగ్గర జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టి సచివాలయంలో వచ్చిన అర్జీలను స్వీకరించి వారికి అవసరమైన ధ్రువీకరన పత్రాలను స్పెషల్ ఆఫీసర్ తాసిల్దారు ఎంపీడీవో. మండల అధ్యక్షులు చేతుల మీదుగా అంద జేశారు, మం డలఅధికారులు మాట్లాడుతూ సచివాలయాల పరిధిలో ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీల ద్వారా తెలియజేసిన వెంటనే త్వరి తగతిన ప్రజల సమస్యలను తీర్చే విధంగా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటారని కావునఈ సదాఅవకాశాన్ని ప్రజలందరూ సద్వి నియోగం చేసుకోవాలన్నారు, ఈ కార్యక్ర మానికిమ ండల అధికారులు ఎంపీడీవో ఈఓపిఆర్డి వైసిపి నాయకులుగ్రామసచివాలయ పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణారెడ్డి,డిజిటల్అసిస్టెంట్భీమయ్య, వెల్ఫేఫేర్ అసిస్టెంట్ గురయ్య, ఏఎన్ఎం స్రవంతి, మహిళా పోలీస్,ఆశావర్కర్సునీత, గ్రామ వాలం టీర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్ని విజయవంతం చేశారు




# మత్తుపదార్థాల జోలికి వెళ్లకండి

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్:** మత్తు పదార్థాల జోలికి ఎవరూ వెళ్ల వద్దని మదనపల్లె ఆర్డీవో మురళి సూచించారు. స్థానిక జడ్పీ హైస్కూల్ ఆవరణలో మత్తుపదార్థాల వినియోగంతో కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. ఊహ తెలియని పిల్లలు చెప్పుడు మాటలు విని మత్తుపదార్థాలను వాడుతున్నారని చెప్పారు. ఒక్కసారి మత్తుకు బానిసైతే బతుకు నాశనం అవుతుందని హెచ్చరించారు. పిల్లలు డ్రగ్స్కు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో, ఎంఈఓ, టూ టౌన్ ఎస్ఐ వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

# మదనపల్లిలో వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** అప్పుల బాధ తాల లేక ఓ వ్యక్తి నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మదనపల్లిలో మంగళవారం జరిగింది. ఒకటవ పట్టణ పోలీసుల కథనం మేరకు.. స్థానిక కమ్మవీదికి చెందిన దావూద్ (38) పట్టణంలో చిరు వ్యాపారాలు చేస్తాడు. ఈ క్రమంలో కుటుంబ అవసరాలకు వడ్డీ వ్యాపారుల చెంత కొంత అప్పులు చేసి వాటిని తీర్చలేక పోయాడు. వడ్డీ వ్యాపారుల వత్తులతో తీవ్ర మనస్థాపం చెందిన బాధితుడు జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉన్న నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి బాదితున్ని జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటనపై ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# దురదృష్టవ శాత్తు మరణించిన నిరుపేద కుటుంబానికి వైసీపీ నాయకుల సహాయం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు మంగళవారం గోపవరం పంచాయతీ లోని భగత్ సింగ్ కాలనీ లో దురదృష్టవ శాత్తు మరణించిన ఒక నిరుపేద కుటుంబం ను పరామర్శించి ఆ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చిన పదివేల రూపాయలు, ఎంపీటీసీ ఓబయ్య తన సొంత డబ్బులు 20 వేల రూపాయలు కలిపి మొత్తం 30 వేల రూపాయలు డబ్బును దగ్గర ఉండి ఆ కుటుంబం నకు అందజేసి భవిష్యత్తు లో ఏ అవసరం ఇబ్బంది వచ్చినా ఎమ్మెల్యే దగ్గరికి రావొచ్చు అని పంచాయతీ మాజీ సర్పంచ్ దేవి ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ మోస భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండన్న, జేసిఎస్ కన్వినర్ ఓబయ్య యాదవ్, వార్డు సభ్యులు ఆదిరెడ్డి, మచ్చ మధు, స్థానిక వాలంటీర్స్ పాల్గొన్నారు.

# రోడ్డు పనులను పరిశీలించిన వైస్ చైర్మన్ బంగారు మునిరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 28వ వార్డులో ముక్తి రామలింగేశ్వర స్వామి గుడి ఎదురుగా నూతన పార్కు ఏర్పాటైన విషయం విధితమే. కాగా అందులో గల రోడ్డు పాడైపోయిన విషయాన్ని వైస్ చైర్మన్ బంగారు రెడ్డి దృష్టికి స్థానిక ప్రజలు తీసుకురాగా వెంటనే ఆ పనులను ప్రారంభించడం, మంగళవారం వాటికి సంబంధించిన పనితీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు యువ నాయకులు గురునాథ్ రెడ్డి పాల్గొన్నారు.



# నేడు దువ్వూరులో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

- మండలంలోని రైతులు ,ప్రజలు సద్వినియోగం చేసుకోండి
- మండల రెవెన్యూ అధికారి రమా కుమారి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు బుధవారం రోజున ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం జరుగుతుందని దువ్వూరు తహసిల్దార్ రమా కుమారి తెలిపారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం జరిగే కార్యక్రమం లో ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. రైతు తమ సమస్యలు ఏమున్నా అర్జీ రూపంలో అధికారులకు సమర్పిస్తే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు మరియు జిల్లాలోని అన్ని శాఖల విభాగాధిపతులు హాజరవుతారని తెలిపారు. కాబట్టి ఏ శాఖకు సంబంధించిన సమస్య ఉన్నా కూడా ప్రజలు అర్జీ రూపంలో అధికారులకు సమర్పించి తమ సమస్యలను తెలపాలని తహసిల్దార్ రామకుమారి తెలిపారు.